నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

తదుపరి సీజేఐగా యుయు లలిత్ పేరును ప్రతిపాదించిన ఎన్వీ రమణ

న్యూఢిల్లీ ఆగష్టు 4: తదుపరి చీఫ్ జస్టిస్‌గా యుయు లలిత్ పేరును చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ సిఫారసు చేశారు. ఈ నేపథ్యంలో ఎన్వీ రమణ ఇవాళ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. రికమండేషన్ లెటర్‌ను కూడా జస్టిస్ లలిత్‌కు సీజేఐ రమణ అందజేశారు. కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు నుంచి బుధవారం రాత్రి సీజేఐ సెక్రటేరియేట్‌కు ఫోన్ కాల్ వెళ్లింది. తదుపరి సీజేఐ పేరును ప్రతిపాదించాలని మంత్రి రిజుజు ఎన్వీ రమణను కోరారు. చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ పదవీకాలం ఆగస్టు 26వ తేదీన ముగియనున్నది. ఆ తర్వాత జస్టిస్ లలిత్ బాధ్యతలు స్వీకరిస్తారు. అయితే చాలా తక్కువ కాలమే జస్టిస్ లలిత్ ఆ పదవిలో ఉండనున్నారు. ఆయన నవంబర్ 8వ తేదీన రిటైర్ అవుతారు. జస్టిస్ లలిత్ తర్వాత జస్టిస్ డీవై చంద్రచూడ్ సీజే అయ్యే అవకాశాలు ఉన్నాయి. అయితే చంద్రచూడ్ మాత్రం రెండేళ్లు సీజేఐగా చేసే ఛాన్సు ఉంది.

హైదరాబాద్ శుక్రవారం 5-8-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 3 పేజీలు:6 వెల: రూ.1/-

పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ప్రారంభించిన సీఎం కేసీఆర్



హైదరాబాద్, ఆగష్టు 4: తెలంగాణ స్టేట్ పోలీస్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గురువారం ప్రారంభించారు. అంతకు ముందు కమాండ్ కంట్రోల్ సెంటర్ వద్దకు వచ్చిన సీఎం కేసీఆర్‌కు ద్విచక్ర వాహనాలతో పోలీసులు స్వాగతం పలికారు. అనంతరం హోంమంత్రి మహమూద్ అలీ, డీజీపీ మహేందర్‌రెడ్డి, సీఎస్ సోమేశ్‌కుమార్‌తో కలిసి పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కమాండ్ కంట్రోల్ సెంటర్ శిలాఫలకం వద్ద పూజలు చేసి, ప్రారంభించారు. అనంతరం కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సీఎం కేసీఆర్ పరిశీలించారు. కార్యక్రమంలో మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, వేముల ప్రశాంత్‌రెడ్డి, మల్లారెడ్డి, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్, సీపీ సీపీ ఆనంద్, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

దేశంలోనే ప్రతిష్టాత్మకంగా సీసీసీ

రాష్ట్రం ప్రభుత్వం దేశంలోనే ప్రతిష్టాత్మకంగా పోలీస్ కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని నిర్మించింది. ఏడెకరాల స్థలంలో రూ.600కోట్ల వ్యయంతో నిర్మాణం చేపట్టింది. అత్యాధునిక పరిజ్ఞానంతో కమాండ్ కంట్రోల్ కేంద్రంలో ఏర్పాటు చేసింది.

ఒకేసారి లక్ష సీసీటీవీ కెమెరాలు వీక్షించేలా బాహుబలి తెరలను కేంద్రం ఏర్పాటు చేశారు. అలాగే కేంద్రంలో అన్నిశాఖల సమన్వయానికి సైతం ఏర్పాట్లు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఏ పోలీస్ స్టేషన్ పరిధిలోని సీసీటీవీ కెమెరా దృశ్యాలైనా సరే హైదరాబాద్‌లో ఉన్న ఈ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నుంచి వీక్షించవచ్చు. అన్ని జిల్లాలు, పోలీస్ కమిషనరేట్ల పరిధిలోని సీసీటీవీ కెమెరాలు ఆయా జిల్లా కేంద్రాల్లోని మినీ కమాండ్ కంట్రోల్ సెంటర్లకు అనుసంధానించారు. అక్కడి నుంచి ఫీడ్‌ను నేరుగా సీసీసీ జోడించారు. హైదరాబాద్ ఔటర్‌రింగ్ రోడ్డులోని సీసీటీవీ కెమెరాలు, మెట్రోస్టేషన్ల పరిధిలోని సీసీటీవీ కెమెరాల ఫీడ్‌ను సైతం సీసీసీతో అనుసంధానించినట్లు అధికారులు తెలిపారు. 20 అంతస్తులున్న టవర్ ఏలోని 18వ అంతస్తులో హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు.

కమాండ్ కంట్రోల్ సెంటర్.. సంకల్ప బలానికి ప్రతీక : సీఎం కేసీఆర్

హైదరాబాద్ నడిబొడ్డున పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నెలకొల్పడం ప్రభుత్వ సంకల్ప బలానికి ప్రతీక అని ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. బంజారాహిల్స్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో కేసీఆర్ ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థ రావాలని చెప్తూ వచ్చాను. అది నెరవేరింది. మరో చిన్న కోరిక ఉంది. సంస్కారవంతమైన పోలీసు వ్యవస్థ నిర్మాణం కావాలి. దేవానికే ఆదర్శం గా నిలవాలి. ఎంత చదువుకున్నా సంస్కారం లేకపోతే కష్టం.

హైదరాబాద్‌లో ఇంత మంచి కమాండ్ కంట్రోల్ సెంటర్ వస్తదని ఎవరూ ఊహించి ఉండరు. సంకల్పంతో దీన్ని నిర్మించాం. ఈ ఫలితం మన కండ్ల ముందు నిలబడి నిలువెత్తు సాక్ష్యం ఇస్తుంది. ఇప్పుడు దాని ముందు మాట్లాడుతున్నాం. కమాండ్ కంట్రోల్ సెంటర్ సంకల్ప బలానికి ప్రతీక. చిత్తశుద్ధితో చాలా చేశాం. గుడుంబా నిర్మూలన కోసం అనేక చర్యలు తీసుకున్నాం. పేకాట క్లబ్బులను మూసివేశాం. గతంలో పేటకో క్లబ్ ఉండేది. రాబోయే రోజుల్లో పోలీసులు మరింత చురుకుగా పని చేయాలి. మంచిని సాధించడానికి మంచి సంకల్పంతో పని చేస్తే సత్ఫలితాలు వస్తాయన్నారు. తెలంగాణ పోలీసు శాఖ అద్భుత ఫలితాలు సాధించాలి. ప్రజలకు సేవ అందించే సంస్థ కావాలి. సంస్కారవంతమైన పోలీసుగా తయారు కావాలి. ఆ విధంగా పురోగమించాలి. పెద్దల సలహాలు కూడా తీసుకోవాలి. గతంలో పని చేసిన పోలీసు కమిషనర్లు హైదరాబాద్‌కు గొప్ప సేవలందించారని సీఎం కేసీఆర్ కొనియాడారు.

వ్యక్తులుగా గొప్పోళ్లం.. టీమ్‌గా ఫెయిలవుతున్నాం : సీఎం కేసీఆర్

భారతీయుల్లో వ్యక్తిత్వ పటిమ చాలా బలంగా ఉన్నప్పటికీ, టీమ్‌గా ఫెయిలవుతున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్ ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం ప్రసంగించారు. ఇండియాలో మనకు కొన్ని చిన్న చిన్న సమస్యలు ఉన్నాయి. మన వ్యక్తిత్వ పటిమ చాలా బలమైనది. ప్రపంచంలోనే నాలుగో, ఐదో ర్యాంకులో ఉంటాం. వ్యక్తులుగా మనం చాలా గొప్పవాళ్లం. కానీ టీమ్‌గా కొన్ని సందర్భాల్లో ఫెయిల్ అవుతున్నాం. లీకేజీ ఆఫ్ డైనమిజం కూడా చాలా ఎక్కువ. మనం ఆఫీసుకో, ఎక్కడికో వెళ్తున్నప్పుడు ఎవరైనా ఏదైనా అంటే.. ఆ మాటను పట్టుకుని ఓ ఐదు నిమిషాలు ఆలోచిస్తాం. సాయంత్రం దాకా అదే మనసులో ఉంటుంది. అది మరిచిపోం.

25 శాతం ఇమిడియట్ పాస్ట్‌కు, మరో 25 శాతం ఫ్యూచర్ కు లీక్ అవుతూ వర్తమానంలో 50 శాతం లైవ్‌గా పని చేస్తుంటాం. దాంతో రావాల్సిన ప్రొడక్టివిటీ రాదు. క్వాలిటీ పోతుంది. అందుకే ఏం చేసినా రసించి చేయాలని పెద్దలు చెప్తుంటారు. భోజనం చేస్తే కూడా రసించి చేయాలని చెప్తారు. చిత్తశుద్ధి, వాక్‌శుద్ధి, సందర్భశుద్ధి, ఆ పట్టుదల, ఏకగ్రాత మీద చిత్తశుద్ధి ఉంటే సాధించకుండా ఏది ఉండదు. కచ్చితంగా విజయాలను అందుకుంటామని కేసీఆర్ స్పష్టం చేశారు.

రాష్ట్రంలో మరో మూడు రోజులు భారీ వర్షాలు.. 7న అల్పపీడనం ఏర్పడే అవకాశం!

హైదరాబాద్, ఆగష్టు 4: రాష్ట్రంలో మరో మూడు రోజుల పాటు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయని వాతావరణశాఖ పేర్కొంది. ఈ నెల7న బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. గురువారం ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజగిరి, మహబూబాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ క్రమంలో ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

శుక్రవారం కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, మహమబూబాబాద్, వరంగల్, హన్మకొండ, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. 6న రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయంటూ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, సిద్దిపేట, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ మేరకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. పలు జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని పేర్కొంది.

ఆడపిల్లల చదువుతోనే సమాజం అభివృద్ధి : మంత్రి ఎర్రబెల్లి

జనగామ, ఆగష్టు 4: ఆడపిల్లల చదువుతోనే సమాజంలో అభివృద్ధి సాధ్యమవుతుందని పంచాయతీరాజ్ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. పాలకుర్తి మండల కేంద్రంలో గల వెలుగు స్కూల్ విద్యార్థినిలకు మంత్రి దుస్తులు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆడ వాళ్లు అన్ని రంగాల్లోనూ ముందున్నారని చెప్పారు. ఆడపిల్లల విద్యను ప్రోత్సహించాలన్నారు. పిల్లల చదువుల పట్ల తల్లి తండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుంటారని, వారి ఆశలు, ఆశయాలకు తగ్గట్లుగా పిల్లలు చదువుకోవాలని ఆయన సూచించారు.

పిల్లలు బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరితేనే చదువుకు సార్థకత లభిస్తుందన్నారు. తల్లిదండ్రులు గర్వపడేలా పిల్లలు ఎదగాలన్నారు. వారికి అందుతున్న సదుపాయాలు, చదువులపై అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా పండగ వాతావరణంలో నిర్వహించాలి

అగస్టు 8 నుండి 22 వరకు భారత స్వాతంత్ర దినోత్సవ వజ్రోత్సవాలు
ఆగస్టు 13 నుంచి 15వ తేదీ వరకు ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేయాలి
వజ్రోత్సవ వేడుకల ఏర్పాట్లకు జిల్లా స్థాయిలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు
-స్వాతంత్ర దినోత్సవ సన్నాహక సమావేశంలో మెదక్ జిల్లా కలెక్టర్

మెదక్, ఆగషు4: నేటినిజం ప్రతినిధి): హరీశ్‌భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించి డెబ్బై ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకోనున్న శుభసందర్భంగా మెదక్ జిల్లా వ్యాప్తంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా పండగ వాతావరణంలో నిర్వహించాలని మెదక్ జిల్లా కలెక్టర్ హరీశ్ అన్నారు. ఈ మేరకు గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వజ్రోత్సవ ఏర్పాట్లపై సన్నాహక కమిటీని నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ హరీశ్ మాట్లాడుతూ... దేశానికి స్వాతంత్రం వచ్చి 75 వసంతాలు పూర్తి చేసుకొన్న శుభసందర్భంగా ప్రభుత్వం వజ్రోత్సవాలను నిర్వహిస్తోందని దీనికిగాను ఘనంగా వేడుకలను నిర్వహించాలని తెలిపారు. భారత స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి ప్రభుత్వం ఉత్తర్వులను జారీచేసిందని, జిల్లా స్థాయి నుంచి మొదలుకొని గ్రామస్థాయి వరకు ఆగస్టు 8వ తేదీ నుంచి 22వ తేదీ వరకు వేడుకలు పండగ వాతావరణం తలపించేలా నిర్వహించాలని కలెక్టర్ వివరించారు. ఈ వేడుకలను నిర్వహాజంచేందుకు ప్రత్యేకంగా జిల్లాస్థాయిలో కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని... వేడుకల నిర్వహణలో ప్రముఖులందరిని భాగస్వాములను చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికీ జాతీయ పతాకాన్ని అందించడం జరుగుతుందని... జాతీయ పతాకాల పంపిణీ కోసం జిల్లా నుండి మండలం వరకు గోడౌన్లను ఏర్పాటు చేసుకొని వాటికి ఇంఛార్జీలను నియమించాలని కలెక్టర్ హరీశ్ అధికారులకు తెలిపారు. ఈనెల 11వ తేదీలోగా పంచాయతీ, మున్సిపల్ శాఖల అధికారులు పంపిణి పూర్తిచేయాలని, తహశీల్దార్లు దీనికి సమన్వయం (కోఆర్డినేట్) చేస్తారని... అవసరమైన చోట యువతను కూడా భాగస్వాములను చేసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం ఆగస్టు 13వ తేదీ నుంచి 15వ తేదీ వరకు జెండాను ప్రతి ఇంటిపై ఎగురవేసేలా అధికారులు చూడాలని కలెక్టర్ హరీశ్ తెలిపారు. దీనికి గాను కరపత్రాలు, గ్రామాల్లో చాటింపు, మైక్?ల ద్వారా అందరికీ తెలిసేలా జాతీయ పతాకాన్ని ఎలా ఎగురవేయాలనే అంశాలపై కూడా అవగాహన కల్పించాలని ఈ విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా పంపిణీ చేసిన జాతీయ పతాకాలను ఇంటి పైభాగంలో కానీ, ముందు భాగంలో కానీ స్పష్టంగా కనిపించేలా ఉండేలా చూడాలని... మిగిలిన రోజుల్లో కవిసమ్మేళనం, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అలాగే జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ హరీశ్ ఆదేశించారు. ఈ మేరకు ఈనెల 8వ తేదీ నుంచి 22వ తేదీ వరకు నిర్వహించే కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. ఈనెల 8వ తేదీన భారత స్వాతంత్ర వజ్రోత్సవ ద్విసవప్తాహం ప్రారంభోత్స కార్యక్రమాలు ప్రారంభించిన అనంతరం 9వ తేదీన ఇంటింటికీ జాతీయ పతాకాల పంపిణీ, 10న వజ్రోత్సవ వన మహోత్సవంలో భాగంగా గ్రామ గ్రామాన మొక్కలు నాటడం, ఫ్రీడమ్ పార్కుల ఏర్పాటు, 11న ఫ్రీడమ్ రన్ నిర్వహించడం ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే ఆగస్టు 12న రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని ఆయా మీడియా సంస్థల ద్వారా ప్రత్యేక వజ్రోత్సవ కార్యక్రమాల ప్రసారాలకు విజ్ఞప్తి, 13న విద్యార్థులు, యువకులు, మహిళలు, వివిధ సామాజిక వర్గాల భాగస్వామ్యంతో వజ్రోత్సవ ర్యాలీలు, ఆగస్టు 14న సాయంత్రం సాంస్కృతిక సారథి కళాకారులచే నియోజకవర్గ కేంద్రాల్లో ప్రత్యేక సాంస్కృతిక జానపద కార్యక్రమాలు, ప్రత్యేకంగా బాణాసంచా వెలుగులు విరజిమ్మడం చేయాలని వివరించారు. అనంతరం ఆగస్టు 15వ తేదీ స్వాతంత్ర దినోత్సవం రోజున స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అన్ని చోట్ల నిర్వహించాలన్నారు. ఆగస్టు 16న జిల్లా వ్యాప్తంగా ఏకకాలంలో, ఎక్కడివారక్కడ తెలంగాణ వ్యాప్తంగా సామూహిక జాతీయ గీతాలాపన, సాయంత్రం కవిసమ్మేళనాలు, ముషాయిరాల నిర్వహణ, 17వ తేదీన రక్తదాన శిబిరాల నిర్వహణ, ఆగస్టు 18న ఫ్రీడమ్? కప్? పేరుతో క్రీడల నిర్వహణ ఉంటుందని.... ఆగస్టు 19న దవాఖానాలు, వృద్ధాశ్రమాలు, అనాథ శరణాలయాలు, జైళ్లలో ఖైదీలకు పండ్లు, స్వీట్ల పంపిణీ, 20వ తేదీన దేశభక్తిని, జాతీయ స్ఫూర్తిని ప్రతిబింభించేలా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్? హరీశ్? తెలిపారు. అనంతరం 21వ తేదీన అసెంబ్లీ ప్రత్యేక సమావేశం, ఇతర స్థానిక సంస్థల ప్రత్యేక సమావేశాలు, ఆగస్టు 22న హైదరాబాద్‌లోని లాల్‌బహదూర్ స్టేడియంలో ముగింపు వేడుకలు జరుగతాయని పేర్కొన్నారు. మెదక్ జిల్లా వ్యాప్తంగా ఆయా తేదీల్లో కార్యక్రమాలను తప్పకుండా నిర్వహించేలా సంబంధిత అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని కలెక్టర్ హరీశ్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మెదక్ జిల్లా అదనపు కలెక్టర్లు రమేష్, ప్రతిమాసింగ్, జిల్లా పరిషత్ సీఈవో వెంకట శైలేష్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ పీడీ) అధికారి శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి తరుణ్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, తూప్రాన్ డీఎస్పీ యాదగిరిరెడ్డి, ఆర్ అండ్ బీ అధికారి శ్యామ్‌సుందర్, మెదక్, నర్సాపూర్, తూప్రాన్ మున్సిపల్ కమిషనర్లు శ్రీహరి, ఛాముండేశ్వరి, మోహన్, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డి.ఎస్.పి సోమనాథంతో విలేకరుల సమావేశం

కామారెడ్డి, ఆగష్టు 4: (నేటినిజం ప్రతినిధి): కామారెడ్డి జిల్లా కామారెడ్డి పట్టణంలోని డిఎస్పి కార్యాలయంలో డిఎస్పి సోమనాదం విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూలై 30 2022 రోజున రాత్రి సమయంలో 2:30 నిమిషాలకు కామారెడ్డి పట్టణంలోని సిరిసిల్ల రోడ్డులో గల క్లాసిక్ ఫంక్షన్ హాల్ ముందర గంగుల బాలకృష్ణ, వంశీకృష్ణ, నవీన్, కాంతయ్య, అనే ఆటో డ్రైవర్లు ఒక ముఠాగా ఏర్పడి దొంగతనాలు చేయాలని సంకల్పించి జూలై 30, 22 రోజున గంభీరావుపేట నందు పలు టాక్టర్ల, ఆటోలకు చెందిన ఏడు బ్యాటరీలను దొంగలించుకుని కామారెడ్డి పట్టణానికి తిరిగి వస్తుండగా, కరీంనగర్ వైపు నుండి ఫర్టిలైజర్ లోడుతో నారాయణఖేడ్ వెళ్తున్న లారీని ఇట్టి నలుగురు వ్యక్తులు కలిసి అడ్డగించినారు. అట్టి లారీ యొక్క సైడ్ మిర్రర్స్, హెడ్ లైట్స్ ను ధ్వంసం చేసి అతి డ్రైవర్ ను భయభ్రాంతులకు గురి చేసినారు. అతని వద్ద ఉన్న 4480/- నగదు రూపాయలను బలవంతంగా గుంజుకున్నారని ఫిర్యాదు దారుడైన సిరికొండ రాజకుమార్ ఆగస్టు 1, 22 రోజున కామారెడ్డి పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని ఎస్సీ శ్రీనివాస్ రెడ్డి మరియు అడిషనల్ ఎస్పీ అనొన్య సూచనలతో డీఎస్పీ సోమనాథం ప్రత్యక్ష పర్యవేక్షణలో కామారెడ్డి పట్టణ ఎస్ ఐ నరేష్ మరియు మల్లేష్ గౌడ్ బృందాలుగా ఏర్పడి నేరస్తులను పట్టుకోడానికి ప్రయత్నం చేస్తుండగా, ఆగస్టు 3, 2022 మధ్యాహ్నం సమయంలో నిజంసాగర్ చౌరస్తా నందు తనిఖీ చేస్తుండగా ఆటోను ఆపకపోవడంతో అనుమానం వచ్చి వారిని వెంబడించారు. పట్టుకొని వారిని విచారించగా నేరం ఒప్పుకోవడం జరిగిందని వారందరి పైన కేసు నమోదు చేసి ఈరోజు కోర్టులో హాజరు పరుస్తున్నట్లు విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ కేసులో ఎస్ హెచ్ ఓ నరేష్, ఎస్ఐ లు, రాములు, సయ్యద్ హైమద్ కానిస్టేబుల్ సాగర్ గౌడ్, విశ్వనాథ్, రవికుమార్, నవీన్ నర్సింలు లను అభినందించారు.

టీఆర్ఎస్ పార్టీ ములుగు మండల సీనియర్ నాయకులు కేశెట్టి కుటుంబరావు (కెకె) గారి సోదరుడి కుమారుడు బండారు పల్లి గ్రామానికి చెందిన కేశెట్టి రామ్ మోహన్ గారి కూతురి మొదటి పుట్టిన రోజు వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన ములుగు జిల్లా సీనియర్ నాయకుడు మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ డా ॥అజ్మీరా ప్రహ్లాద్ గారు...!

రైతు బంధు సమితి భూపాలపల్లి మరియు ములుగు జిల్లాల అధ్యక్షులు శ్రీ పల్లా బుచ్చయ్య గారు శ్రీగంగసాని కృష్ణారెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులను వారి తల్లిగారు శివైక్యం పొందిన తర్వాత కలిసి వారి చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు వారికి ఆ కుటుంబ సభ్యులందరికీ ఆ దేవుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నారు ఇట్టి కార్యక్రమంలో ములుగు జిల్లా నాయకులు ఎండి తాహెర్ పాష ములుగు టౌన్ ప్రెసిడెంట్ చేన్న విజయ్ సీనియర్ టిఆర్ఎస్ నాయకులు చింతలపూడి నరేందర్ రెడ్డి ములుగు జిల్లా రిపోర్టర్ జంపాల శ్యానీ పాల్గొన్నారు






భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో
రెండు గ్రంథాల ఆవిష్కరణ
డా. రాయారావు సూర్యప్రకాశ్ రావు సంపాదకత్వంలో
'భావదర్పణం' కవితా సంకలనం ఆవిష్కరణ
డా. చిదెళ్ళ సీతాలక్ష్మి రచించిన
'సీతమాట' ద్విపతి ఆవిష్కరణ
తేది : 07.08.2022
వేదిక : సమావేశ మందిరం, మొదటి అంతస్తు, రవీంద్రభారతి, హైదరాబాదు
సమయం : ఉదయం 9.30 గం. నుండి సాయంత్రం 4.30 గం. వరకు
ప్రారంభ సమావేశం : ఉదయం 9.30 గం. నుండి ఉదయం 10.45 గం. వరకు
సమావేశ కర్త : సిద్ధి హుళక్కి గారు, కార్యదర్శి, మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా సాహిత్య వేదిక
అధ్యక్షత : డా. చదిళ్ళ సీతాలక్ష్మి గారు, ప్రధాన కార్యదర్శి, దర్శనం సాహిత్య వేదిక
ముఖ్య అతిథి : డా. పాలేటి పాండురంగం గారు, ప్రముఖ సాహితీవేత్త
గౌరవ అతిథి : డా. వి. దివిజేష్ గారు, కార్యదర్శి, తెలంగాణ సారస్వత పరిషత్తు
కవి సమ్మేళనంలో పాల్గొనే కవులు : డా. రమేశ్ గారు, పురం మంగ గారు, వి. పద్మ గారు, వై. మంజులత గారు, జె.వి. కుమార్ గారు, పి.విజయరాణి గారు, ముద్దు వెంకటలక్ష్మి గారు, జక్కని గంగాధర్ గారు
వందన సమర్పణ : డా. రమేశ్ గారు, సహాయ ఆచార్యులు, ప్రభుత్వ వైద్య కళాశాల, సంగారెడ్డి
రెండవ సమావేశం : ఉదయం 10.45 గం. నుండి మధ్యాహ్నం 12.00 గం. వరకు
సమావేశ కర్త : అదినాథ్ గారు, కార్యదర్శి, దర్శనం సాహిత్య వేదిక
అధ్యక్షత : డా. రాయారావు సూర్యప్రకాశ్ రావు గారు, అధ్యక్షులు, దర్శనం సాహిత్య వేదిక
ముఖ్య అతిథి : వేణు సంతాజీ గారు, దాశరథి పురస్కార గ్రహీత
గౌరవ అతిథి : వీసీల లక్ష్మారెడ్డి గారు, విశ్రాంత అదనపు సంచాలకులు, పాఠశాల విద్యాశాఖ
కవి సమ్మేళనంలో పాల్గొనే కవులు : జె. నరసింహారావు గారు, డా. కాసర్ల రంగారావు గారు, గుండం మోహన్ రెడ్డి గారు, ధర్మపురి వేంకటేశ్వర్లు గారు, శ్రీవిక్రమరావు గారు, మన్నె లలిత గారు, నన్నపురాజు విజయశ్రీ గారు, మాదుగుల నారాయణమూర్తి గారు
మూడవ సమావేశం : మధ్యాహ్నం 12 గం. నుండి మధ్యాహ్నం 1.00 గం. వరకు
సమావేశ కర్త : కె. వీణాలింగం గారు, కార్యదర్శి, మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా సాహిత్య వేదిక
అధ్యక్షత : రామకృష్ణ దండ్రమోళు గారు, ఉపాధ్యక్షులు, దర్శనం సాహిత్య వేదిక
ముఖ్య అతిథి : అదాన్ డి. గౌతంరెడ్డి గారు, విశ్రాంత రిజిస్ట్రార్, తెలుగు విశ్వవిద్యాలయం
గౌరవ అతిథులు : అయిలింపూడి శ్రీలక్ష్మి గారు, ఉపసంచాలకులు, తెలుగు విశ్వవిద్యాలయం
డా. కేతిరెడ్డి గారు, విశ్రాంత ఆచార్యులు, గాంధీ వైద్య కళాశాల
పుట్టిల్ల విజయలక్ష్మి గారు, ప్రముఖ రచయిత్రి
కవి సమ్మేళనంలో పాల్గొనే కవులు : గోస్కుల శ్రీలత గారు, గుండారపు కొండల్ రావు గారు, గుర్రాల వేంకటేశ్వర్లు గారు, ఉందవల్లి సుజాతా మూర్తి గారు, రమేశ్ నల్లగొండ గారు, పలిమి వేంకట సత్యమూర్తి గారు, గోపరాజు వేంకట సూర్యనారాయణ గారు, ఇప్పుడి రాంబాబు గారు.
వందన సమర్పణ : గోస్కుల శ్రీలత గారు, కార్యదర్శి, దర్శనం సాహిత్య వేదిక
భోజన విరామం : మధ్యాహ్నం 1 గం. నుండి మధ్యాహ్నం 1.30 గం. వరకు
నాలుగవ సమావేశం : మధ్యాహ్నం 1.30 నుండి మధ్యాహ్నం 3.30 గం. వరకు
సమావేశ కర్త : మీన

ఇండియాకు చేరిన మంకీపాక్స్ వైరస్

మార్చి 2020న ప్రారంభమై రెండు ఏండ్ల పాటు నాలుగు అలల ద్వారా ప్రపంచాన్ని కుదిపేసిన కరోనా భయ మేఘాలు తొలుగుతున్న వేళ మరో మంకీపాక్స్ ఆర్థోపాక్స్ వైరస్ రూపంలో ప్రపంచ మానవాళి ముందు దాడికి సిద్ధంగా నిలబడింది. ప్రపంచవ్యాప్తంగా 83 దేశాల్లో 2 ఆగష్టు నాటికే 25,391 మంకీపాక్స్ కేసులు నమోదైనాయని, అంతర్జాతీయంగా ప్రజారోగ్య అత్యవసర పరిస్థితిగా పరిణమించిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించడం ఓ ప్రమాద హెచ్చరికగా దేశాలన్నీ భావించాల్సిన సమయం ఆసన్నమైంది. యూయస్‌లో 6,325, కెనడాలో 803, యూకెలో 2,759, జర్మనీలో 2,724, బ్రెజిల్‌లో బెల్జియంలో 482, స్పేయిన్‌లో 4,577, ఫ్రాన్స్‌లో 2,054, ఇటలీలో 505, నెథర్‌లాండ్‌లో 927, పోర్చుగల్‌లో 633 మంకీపాక్స్ కేసులు నమోదు కావడం వైరస్ వ్యాప్తి తీవ్రతను తెలుపుతున్నది. 1958లోనే ఆఫ్రికన్ దేశాల్లో గుర్తించిన మంకీపాక్స్ కేసులు నేడు వేగంగా ప్రపంచ దేశాలను చుడుతూ నేడు కేరళ, ఢిల్లీ, కర్నాటక లాంటి రాష్ట్రాల్లో ఇతర దేశాల నుంచి వచ్చిన వారిలో ఎనిమిది కేసులు బయట పడడం, అనుమానిత మరణాలు నమోదు కావడంతో సామాన్య ప్రజలు కూడా మరో వైరస్ విజృంభన పట్ల భయకంపితులవుతున్నారు. మశూచి లేదా స్మాల్‌పాక్స్ లాంటి వ్యాధి లక్షణాలు కలిగిన మంకీపాక్స్ ప్రమాదకరమైనదే అయినప్పటికీ ప్రాణ భయం 3-6 శాతం మాత్రమే ఉంటుందని నిపుణులు వివరించడంతో కొంత ఊరటను ఇస్తున్నది.

మంకీపాక్స్ వ్యాధి వ్యాప్తి, రోగ లక్షణాలు:

మంకీపాక్స్ సోకిన రోగుల్లో ఫ్లూ-లాంటి లక్షణాలతో పాటు చలిజ్వరం, ఫాటిగ్యూ, లింఫ్ నోడ్స్ వాపు, దద్దుర్లు, తలనొప్పి, వికారం, చర్మ దురద లాంటి లక్షణాలు కనిపించినా వారం రోజుల తరువాత ముఖం, చేతులు, కాళ్లకు నొప్పులతో కూడిన బొబ్బలు బయటపడతాయి. వివిధ దేశాల్లో వైరస్ ప్రభావాలను పూర్తిగా విశ్లేషించాల్సి ఉందని వైద్యులు అంగీకరిస్తున్నప్పటికీ వ్యాధి సోకిన రోగులు దగ్గినపుడు, తుమ్మినపుడు సూక్ష్మ బిందువులు లేదా తుంపర్లు, లాలాజలం రూపంలో ఇరుగుపొరుగు వారికి మంకీపాక్స్ వైరస్ సంక్రమిస్తుంది. రోగుల దుస్తువులు ముట్టడం, రోగులను నేరుగా తాకడం, రోగుల శరీర ద్రవాలు అంటుకోవడం, స్పలింగా సంపర్కం, లైంగిక కలయిక సందర్భాల్లో మంకీపాక్స్ వైరస్ ఒకరి నుంచి మరొకరికి సులభంగా సోకుతుంది. కరోనా కన్న మంకీపాక్స్ వైరస్ వ్యాప్తి రేటు చాలా తక్కువగానే కనిపిస్తున్నప్పటికీ కరోనా కాలంలో పాటించిన భౌతిక దూరాలు, వ్యక్తిగత శుభ్రత, గాలి ప్రవహించే గదులు, ఐసొలేషన్ లాంటి నియమనిబంధనలు విధిగా పాటిస్తే మంకీపాక్స్ వ్యాప్తి కట్టడి చేయబడుతుందని వివరిస్తున్నారు. మశూచి వ్యాధికి వాడుతున్న ఆంటీవైరల్ టీకా థెరపీని మంకీపాక్స్ కట్టడికి కూడా వాడవచ్చని వైద్యులు సూచిస్తున్నారు.

చికిత్స, టీకా అవకాశాలు:

1979లో మశూచి వ్యాధిని నిర్మూలించగలిగిన భారత్ నేడు నిర్లక్ష్యం చేస్తే అదే రకమైన వైరస్ బారిన పడవచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కొద్దిపాటి కేసులు మాత్రమే నమోదైన ఇండియాలో వెంటనే టీకాలను వాడే అవకాశం లేదు. అంతర్జాతీయ యాత్రికుల నుంచి వ్యాపిస్తున్న మంకీపాక్స్ వ్యాప్తిని కట్టడి చేయడానికి విమానాశ్రయాల్లోనే పకడ్బందీగా స్క్రీనింగ్ చేయడం, అనుమానితులను ఐసొలేట్ చేయడం లాంటి చర్యలు తీసుకోవడం తక్షణమే ప్రారంభించాలి. నేడు కొద్ది కేసులే కనిపిస్తున్నప్పటికీ చిన్న పామును కూడా పెద్ద కర్రతో కొట్టాలనే నానుడిని అనుసరించి వైద్య ఆరోగ్య యంత్రాంగాన్ని తక్షణమే సమాయత్తం చేయాలి. మంకీపాక్స్ వ్యాధికి చికిత్స ఉండడమే కాకుండా మశూచి వ్యాక్సీన్‌లు కూడా మంకీపాక్స్‌ను అదుపు చేయుటకు సత్వరమే అందుబాటులోకి తేవాల్సి ఉంది. రోగులను గుర్తించడం, చికిత్సలు అందుబాటులోకి తేవడం, రోగులను ఐసొలేట్ చేయడం, టీకాలను అందుబాటులోకి తేవడం లాంటి ప్రభుత్వ చర్యలతో పాటు ప్రజలు కరోనా నిబంధనలను విధిగా పాటించాల్సి ఉంది.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

సీనియర్ సిటిజన్స్ కోసం సంక్షేమ కార్యక్రమాలు

న్యూఢిల్లీ, ఆగష్టు 4: 'జనాభా అంచనాలపై టెక్నికల్ గ్రూప్ నివేదిక -జూలై 2020' ప్రకారం, సీనియర్ సిటిజన్ల జనాభా 2031 నాటికి 193.4 మిలియన్లుగా అంచనా వేశారు. ' పెద్ద వారి ఆరోగ్యం కోసం జాతీయ కార్యక్రమం' పేరుతో ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ కేంద్ర ప్రాయోజిత కార్యక్రమాన్ని ప్రారంభించింది. సరసమైన, అధిక-నాణ్యతతో కూడిన దీర్ఘకాలిక, సమగ్రమైన, అంకితమైన సంరక్షణ సేవలను అందించడానికి వృద్ధుల సంరక్షణకు ఉద్దేశించినది. ఈ కార్యక్రమం ప్రాథమిక, తృతీయ సంరక్షణ సేవా స్థాయిలలో అమలు జరుగుతోంది.

ఆర్థిక మంత్రిత్వ శాఖ పథకం, 'ప్రధాన్ మంత్రి వయ వందన యోజన' వృద్ధాప్యంలో సామాజిక భద్రతను అందిస్తుంది. అనిశ్చిత మార్కెట్ పరిస్థితుల కారణంగా భవిష్యత్తులో వారి వడ్డీ ఆదాయం తగ్గకుండా సీనియర్ సిటిజన్‌లను అండగా ఉంటుంది. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు ప్రభుత్వ గ్యారెంటీ ఆధారంగా సబ్‌స్క్రిప్షన్ మొత్తానికి లింక్ అయి హామీ ఉన్న పెన్షన్/రిటర్న్ అందించడం ద్వారా సీనియర్ సిటిజన్‌లకు వృద్ధాప్య ఆదాయ భద్రతను ఈ పథకం అనుమతిస్తుంది.

సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ సీనియర్ సిటిజన్లకు మార్గదర్శకత్వం, ఆత్మీయ మద్దతు, ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల గురించి ఉచిత సమాచారం, విషయంలో క్షేత్రస్థాయి జోక్యం కోసం టోల్-ఫ్రీ (నం. 14567) జాతీయ హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేసింది. సీనియర్ సిటిజన్ల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు అండగా ఉంటుంది. ఇది సీనియర్ సిటిజన్లకు ఫిర్యాదుల పరిష్కార వేదికను కూడా అందిస్తుంది. ఇంకా, 'వృద్ధుల ఆరోగ్య సంరక్షణ జాతీయ కార్యక్రమం' మంచాన పడిన వృద్ధుల కోసం పునరావాస కార్యకర్తలు నివాసాలను సందర్శించడానికి, అటువంటి సీనియర్ సిటిజన్‌ల సంరక్షణ కోసం కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ కోసం ఏర్పాటు చేసింది.

గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ, దాని జాతీయ సామాజిక సహాయ కార్యక్రమం (ఎన్ఎస్ఏపి) ఇందిరా గాంధీ జాతీయ వృద్ధాప్య పెన్షన్ పథకం (ఐజిఎన్ఓఏపిఎస్) కింద దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నకుటుంబాలకు చెందిన సీనియర్ సిటిజన్‌లకు వృద్ధాప్య పెన్షన్‌ను అందిస్తుంది. ఐజిఎన్ఓఏపిఎస్ కింద 60-79 సంవత్సరాల వయస్సు గల సీనియర్ సిటిజన్లకు కేంద్ర సహాయం రూ. 200/-, 80 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న సీనియర్ సిటిజన్‌లకు నెలకు రూ. 500/- ఇస్తారు. అయితే, రాష్ట్రాలు/యుటీలు ఎన్ఎస్ఏపి కింద కేంద్ర సహాయం కంటే ఎక్కువ టాప్-అప్‌లను అందించడానికి ప్రోత్సాహం ఉంటుంది. ప్రస్తుతం ఐజిఎన్ఓఏపిఎస్ కింద ప్రతి లబ్ధిదారునికి నెలకు ఇచ్చేది రూ. 50 నుంచి రూ. 3000.

ఈ సమాచారాన్ని సామాజిక న్యాయ, సాధికారత సహాయ మంత్రి ప్రతిమ భూమిక్ ఈరోజు రాజ్యసభలో లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు.

ప్రతి ఇంటిపై జాతీయ జెండా..
రెవెన్యూశాఖ స్పెషల్ సీఎస్ రజత్ భార్గవ

న్యూఢిల్లీ, ఆగష్టు 4: ప్రతి ఇంటిపై జాతీయ జెండా రెపరెపలాడాలని ఏపీ రెవెన్యూ శాఖ స్పెషల్ సీఎస్ రజత్ భార్గవ తెలిపారు. ఈనెల 13 నుంచి 15వ తేదీ వరకు 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1.62 కోట్ల జాతీయ జెండాల రెపరెపలాడనున్నాయని ఆయన తెలిపారు. బెంజిసర్కిల్ నుంచి సీఎం క్యాంపు కార్యాలయం వరకు ఒకే జెండా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని రెవెన్యూ శాఖ స్పెషల్ సీఎస్ రజత్ భార్గవ కూ యాప్ ద్వారా పంచుకున్నారు.



స్వతంత్ర భారత వజ్రోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించాలి

ఖమ్మం, ఆగష్టు 04 (నేటినిజం ప్రతినిధి) :ఆగష్టు 8వ తేదీ నుంచి ఆగస్టు 22 వ తేదీ వరకు దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న స్వతంత్ర భారత వజ్రోత్సవ ద్విసప్తాహంలో భాగంగా నిర్వహించే వేడుకలను జిల్లా వ్యాప్తంగా అత్యంత వైభవంగా నిర్వహించాలని ఈ ఉత్సవాల రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు పిలుపునిచ్చారు.

ఈ మేరకు ఖమ్మం కలెక్టరేట్ ప్రజ్ఞా సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ అధ్వర్యంలో నిర్వహించిన జిల్లా ఉన్నతాధికారులు, మున్సిపల్ చైర్మన్ లు, మున్సిపల్ కమిషనర్లు, అధికారులతో మంత్రి సమావేశమయ్యారు.

వారికి కార్యక్రమల వివరాలను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలను పటిష్ట ప్రణాళికతో చేపట్టి విజయవంతం చేయాలని ఆదేశించారు.

8వ తేదీన స్వతంత్ర భాతర వజ్రోత్సవ ద్విసప్తాహం' ప్రారంభోత్సవ కార్యక్రమాలు జరుగుతాయని, 9వ తేదీన ఇంటింటికీ జాతీయ పతాకాల పంపిణీ ప్రారంభోత్సవం జరపాలని చెప్పారు.

ఆగస్టు 10న వజ్రోత్సవ వన మహోత్సవంలో భాగంగా గ్రామ గ్రామాన మొక్కలు నాటడం, క్రీడం పార్కుల ఏర్పాటు చేయాలని, ఆగస్టు 11న క్రీడం రన్ నిర్వహించాలన్నారు.

ఆగస్టు 12 న రాఖీ దినోత్సవం సందర్భంగా వివిధ మీడియాల సంస్థల ద్వారా ప్రత్యేక వజ్రోత్సవ కార్యక్రమాల ప్రసారాలకు విజ్ఞప్తి చేయాలని చెప్పారు.

ఆగస్టు 13న విద్యార్థులు, యువకులు, మహిళలు, వివిధ సమాజిక వర్గాల భాగస్వామ్యంతో వజ్రోత్సవ ర్యాలీలు నిర్వహించాలని సూచించారు.

ఆగస్టు 14న సాయంత్రం సాంస్కృతిక సారథి కళాకారుల చేత నియాజకవర్గ కేంద్రాల్లో ప్రత్యేక సాంస్కృతిక జానపద కార్యక్రమాలు. ప్రత్యేకంగా బాణాసంచాతో వెలుగులు విరజిమ్మడం వంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

ఆగస్టు 15 న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు యధావిధిగా నిర్వహించాలని చెప్పారు. ఆగస్టు 16న ఏకకాలంలో, ఎక్కడివారక్కడ తెలంగాణ వ్యాప్తంగా సామూహిక జాతీయ గీతాలాపనలు చేయాలన్నారు. సాయంత్రం కవి సమ్మేళనాలు, ముషాయిరాల నిర్వహించాలన్నారు.

ఆగస్టు 17 న రక్తదాన శిబిరాల నిర్వహణ, ఆగస్టు 18 న క్రీడం కప్ పేరుతో క్రీడల నిర్వహణ, ఆగస్టు 19న దవాఖానాలు, వృద్ధాశ్రమాలు, అనాథ శరణాలయాలు, జైళ్లల్లో ఖైదీలకు పండ్లు స్వీట్ల పంపిణీ చేయాలని మంత్రి వివరించారు. ఆగస్టు 20న దేశభక్తిని, జాతీయ స్ఫూర్తిని ప్రకటించే విధంగా ముగ్గుల పోటీలు చేపట్టాలని చెప్పారు.

ప్రభుత్వం నిర్దేశించిన ప్రతి కార్యక్రమాన్ని విజయంతం చేయాలని, ఆయా సంభందిత అధికారులు, ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయాలన్నారు.

ఆగస్టు 21న అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో పాల్గొంటానని అన్నారు.

ఆగస్టు 22 న ఎల్బీ స్టేడియంలో వజ్రోత్సవ ముగింపు వేడుకలు జరుగుతాయని మంత్రి వివరించారు.

ఆయా కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు అంతా కలిసి కట్టుగా పాల్గొనాలని మంత్రి పువ్వాడ పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, అదనపు కలెక్టర్లు స్నేహ లత, మధు సుధన్, జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్, జడ్పీ సీఈఓ అప్పారావు, డి ఆర్డిఏ పీడీ విద్యాచందన, అదనపు డీసీపీ శబరీష్, మున్సిపల్ కమిషనర్లు, మున్సిపల్ చైర్మన్ లు అధికారులు ఉన్నారు.

రాష్ట్ర విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో పరిశోధన సామర్థ్యాలను పెంపొందించడానికి కొత్త పథకం ప్రారంభం

న్యూఢిల్లీ, ఆగష్టు 4: స్వయం-ఆర్థిక సంస్థలతో సహా రాష్ట్ర, ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు, కళాశాలలో ఒక బలమైన ఆర్ అండ్ డి పర్యావరణ వ్యవస్థను రూపొందించడానికి నిర్మాణాత్మక మార్గంలో పరిశోధన సామర్థ్యాలను పెంపొందించడానికి ఒక కొత్త పథకం ప్రారంభం అయింది.

స్టేట్ యూనివర్శిటీ రీసెర్చ్ ఎక్సలెన్స్ (సెర్బ్-స్యూర్) అనేది సైన్స్ అండ్ ఇంజినీరింగ్ రీసెర్చ్ బోర్డ్ (ఎస్ఈఆర్బి) వినూత్న పథకం, ఇది డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (డిఎస్టి) చట్టబద్ధమైన సంస్థ, ఇది రాష్ట్రంలో ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో ఉన్నత స్థాయి పరిశోధనల కోసం సహకారాన్ని పెంపొందిస్తుంది.

"ఇప్పటివరకు బోధనకే పరిమితమైన విశ్వవిద్యాలయ వ్యవస్థను ప్రధాన స్రవంతి పరిశోధనల్లోకి తీసుకురావడానికి కొత్త పథకం దోహదపడుతుంది. యువ అధ్యాపకులు అత్యాధునిక పరిశోధనలో పాల్గొనేలా చేస్తుంది'' అని సెర్బ్ చైర్మన్, డిపార్ట్‌మెంట్ సెక్రటరీ డాక్టర్ శ్రీవారి చంద్రశేఖర్ అన్నారు. కార్యక్రమం ప్రారంభం సందర్భంగా సైన్స్ అండ్ టెక్నాలజీ (డిఎస్టి). డేటా-ఆధారిత సోషల్ సైన్స్ పరిశోధనలకు కూడా మద్దతునిచ్చే కొత్త కార్యక్రమంఅని, మన విశ్వవిద్యాలయాలలో నిబిడీకృతమై ఉన్న సామర్థ్యానికి గొప్ప ఉద్దీపన అని ఆయన అన్నారు.

''రాష్ట్ర విశ్వవిద్యాలయాలలో అధిక సంఖ్యలో గ్రామీణ నేపథ్యం ఉన్నందున, అవి స్థానిక పరిశ్రమలకు, స్థానిక రైతులకు ప్రయోజనం చేకూర్చే క్షేత్ర స్థాయి పరిశోధనలో కూడా పాల్గొనవచ్చు. వినూత్న పరిష్కారాలు అవసరమయ్యే అట్టడుగు సమస్యల కోసం పనిచేస్తాయి" అని అటామిక్ ఎనర్జీ డిపార్ట్‌మెంట్ సెక్రటరీ కెఎన్ వ్యాస్ అన్నారు.

''ఈ పథకంలో, రాష్ట్ర విశ్వవిద్యాలయాలు పరిశోధన నిధులను పొందేందుకు స్థాయి పోటీని కలిగి ఉంటాయి. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలకు తమ పరిశోధన సామర్థ్యాలను అప్‌గ్రేడ్ చేయడానికి రాష్ట్ర విశ్వవిద్యాలయాలలో పరిశోధన పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి గణనీయమైన అవకాశాలను అందిస్తాయి" అని సెర్బ్ సెక్రటరీ ప్రొఫెసర్ సందీప్ వర్మ అన్నారు.

శాస్త్రీయ దృక్పథాన్ని ప్రచారం చేయడానికి, సెర్బ్ మద్దతు ద్వారా నాణ్యతను పెంపొందించడానికి జాతీయ ఆర్ అండ్ డి పర్యావరణ వ్యవస్థకు దోహదపడాలని అన్నారు. పరిశోధనా నైపుణ్యం క్షితిజ సమాంతర వ్యాప్తిని అన్ని పరిశోధనా విద్యార్థులను చేరుకోవడానికి ఈ సంస్థలలో ఇప్పటికే ఉన్న పరిశోధనా సామర్థ్యాల పెరుగుదల అత్యవసరం.

సెర్బ్-స్యూర్ భారతదేశం అంతటా, సైన్స్, ఇంజనీరింగ్, పరిమాణాత్మక సోషల్ సైన్సెస్ సరిహద్దు ప్రాంతాలలో పరిశోధన, అభివృద్ధిని చేపట్టడానికి భారతదేశం అంతటా ఈ విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న స్వయం-ఆర్థిక సంస్థలతో నహా రాష్ట్ర, ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు, కళాశాలలకు చెందిన క్రియాశీల పరిశోధకులకు పరిశోధన మద్దతును అందిస్తుంది.

సబ్సిడీ గొర్రెలకు బదులు నగదు బదులు చేయాలి.....

పశు సంవర్ధక శాఖ జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ మల్లయ్యకు వినతి పత్రం అందజేశారు. జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ డిమాండ్...

మహబూబాబాద్, ఆగష్టు 4: (నేటినిజం ప్రతినిధి): సబ్సిడీ గొర్రెలకు బదులు, లబ్ధిదారులకు నగదు బదిలీ చేయాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బోల్లం అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు జిల్లా పశుసంవర్ధక శాఖ అడిషనల్ డైరెక్టర్ మల్లయ్యకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బొల్లం అశోక్ మాట్లాడుతూ, గొల్ల కురుమల సంక్షేమానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ సగం మందికే ఇచ్చారని, ఇంకా సగం మందికి ఇవ్వాల్సి ఉందని వారు గత నాలుగు సంవత్సరాలుగా ఎదురు చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మొదటి విడత గొర్రెల పంపిణీలో భారీగా అవినీతి జరిగిందని, నిబంధనలకు విరుద్ధంగా చిన్నపిల్లలు, ముసలి గొర్రెలు బలవంతంగా గొల్ల కురుమలకు అంటగట్టారని దాని వల్ల చాలా గొర్రెలు చనిపోయి ఆర్థికంగా నష్టపోయారని వారు అన్నారు. ఈ పథకం వల్ల గొల్ల కురుమల కంటే మధ్య దళారులు, పశువైద్యులే ఎక్కువ లాభపడ్డారని వారు గుర్తుకు చేశారు. ఈ ప్రభుత్వం గొల్ల కురుమల అభివృద్ధి కోరుకునేది అయితే ఇప్పుడు చేపట్టబోయే గొర్రెల పంపిణీ పథకంలో రైతుబంధు పథకం మాదిరిగానే గొర్రెలకు బదులుగా గొల్ల కురుమల ఎకౌంట్లోకి నగదు బదిలీ చేసి అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని ప్రభుత్వాన్ని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం మహబూబాబాద్ జిల్లా కమిటీ గా డిమాండ్ చేయడం జరిగింది. నగదు బదిలీ కాకుండా గొర్రెల పంపిణీ చేస్తే రాష్ట్రవ్యాప్తంగా గొల్ల కురుమలందరినీ కూడగట్టుకుని పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు ప్రభుత్వంపై చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ వినతి పత్రం తీసుకున్న పశుసంవర్ధక శాఖ జిల్లా అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ మల్లయ్య, డాక్టర్ రాజేష్ రెడ్డి లు మాట్లాడుతూ ఈ వినతి పత్రాన్ని కలెక్టర్ కు ప్రభుత్వానికి చేరేలా చూస్తామని వారి ఈసందర్భంగా అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పరిషబోయిన మహేష్, జిల్లా నాయకులు చిన్నాల కట్టయ్య, ఎడ్ల శ్రీనివాస్, పూజారి వెంకటేష్ ,ఆమడగాని దామోదర్, గోంద్రు మురళి, సందీప్, సాయిమల్లు, ఎల్లయ్య, మహేష్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని స్థానిక పోస్ట్ ఆఫీస్ వద్ద ప్రాంగణం మొత్తం వర్షం నీటితో నిండి ఉంది. ఇట్టి నీరు ఎటు వెళ్లే పరిస్థితి లేక ప్రజలకు ఇబ్బందికరంగా ఉంది. సంబంధిత అధికారులు. ప్రజా ప్రతినిధులు ఇట్టి సమస్యకు శాశ్వత పరిష్కార మార్గం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

మండల కేంద్రంలోని జర్నలిస్టుని పరామర్శించిన ములుగు సీనియర్ నాయకుడు శ్రీ గండ్రకోట సుధీర్ యాదవ్ గారు

ములుగు, ఆగష్టు 4 (నేటినిజం ప్రతినిధి) ఈరోజు ములుగు జిల్లా కేంద్రంలోని అనారోగ్య బారిన పడిన ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ గాదం దేవేందర్ గారిని వారి స్వగృహానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితుల గురించి తెలుసుకున్నారు. వీరి వెంట ములుగు తెరాస సీనియర్ నాయకులు మెరుగు సంతోష్, అజారుద్దీన్ ఎనగందుల వెంకటేష్,అక్రమ్, బొంతల వేణు ఓదెల శరత్ గారు పాల్గొన్నారు

బిసిఏ కి బయోమెట్రిక్ మిషన్లను పంపిణీ

మెదక్, ఆగషు4: నేటినిజం ప్రతినిధి):జిల్లా గ్రామీణ అభివృద్ధి కార్యాలయంలో బ్యాంకింగ్ కరస్పాండెంట్ ఏజెంట్ (ఃఅం) గ్రామీణ ప్రాంతాల లో స్వయం సహాయక సంఘాలకు మరియు ప్రజలకు బ్యాంకింగ్ సేవలు అందించడానికి సంబంధించి మెదక్ జిల్లా సంబంధించి 13 మంది కి బయోమెట్రిక్ దివైస్స్ మెదక్ జిల్లా గౌరవ కలెక్టర్ హరీష్ గారు అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్ DRDO srinivasగారు Addl DRDOభీమయ్య గారు బిసిఏ కి బయోమెట్రిక్ మిషన్లను పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కమాన్ సర్వీస్ సెంటర్ మేనేజర్ రాజు మరియు DPM BL i/c వెంకట్ మరియు ఃఅంబ పాల్గొనడం జరిగింది

పలువురికి వివాహ శుభలేఖలు అందజేసిన మంత్రి పువ్వాడ..

ఖమ్మం, ఆగష్టు 4: (నేటినిజం ప్రతినిధి): ఈ నెల 20న జరగనున్న రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తనయుడు డా.పువ్వాడ నయన్ రాజ్ వివాహ వేడుకను పురస్కరించుకుని పలువురికి వివాహ వేడుక ఆహ్వాన పత్రికను అందజేసి సాదరంగా ఆహ్వానించారు.

ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, రాములు నాయక్, జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, విత్తనాభి వృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, మాజి ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మి నారాయణ, ఆర్జేసీ కృష్ణ, తదితరులకు ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు.

నవరత్నాలతో అన్ని వర్గాలకు లబ్ధి : ఎమ్మెల్యే భూమన

తిరుపతి, ఆగష్టు 4: నవరత్నాలతో అన్ని వర్గాలకు లబ్ధి చేకూరినట్లు ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. గురువారం 13వ డివిజన్ కార్పొరేటర్ ఆంజనేయులు ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారు.. ఎమ్మెల్యే.. ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు అమలు తీరుపై ఆరా తీశారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై లబ్ధిదారులకు ఎమ్మెల్యే అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ ప్రభుత్వం కరోనా లాంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా ఉపాధి లేక ఇళ్లకే పరిమితమై ఇబ్బందులు పడుతున్న వారికి ఆర్థికంగా ఆదుకుందన్నారు. అందరికీ సంక్షేమమే వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం ధ్యేయమన్నారు..

జగనన్న సంపూర్ణ పోషణ. అమ్మ ఒడి. విద్య దీవెన. వసిధ్ధి దీవెన పింఛన్లు ఇలా ఏదో రకంగా రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందన్నారు.. మిగిలిన అర్హులను గుర్తించి వారికి సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరించడానికి ప్రభుత్వ పథకాలు తెలియజేయడానికి నేరుగా గడపగడపకు వస్తున్నామని వివరించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన మూడేళ్లలో సంక్షేమ పథకాలు ద్వారా ఎన్నో కుటుంబాలు రూ. లక్ష నుండి పది లక్షల వరకు లబ్ధి పొందుతున్నట్లు చెప్పారు? ఈ కార్యక్రమంలో నగర్ మేయర్ డాక్టర్ శిరీష.. డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ.. కార్పొరేటర్ లు. ఎస్ కే బాబు.. రామస్వామి వెంకటేశ్వర్లు.. వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సబ్సిడీ గొర్రెలకు బదులు నగదు బదులు చేయాలి.....

-పశు సంవర్ధక శాఖ జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ మల్లయ్యకు వినతి పత్రం అందజేశారు.

-జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ డిమాండ్...

మహబూబాబాద్, ఆగష్టు 4: (నేటినిజం ప్రతినిధి): సబ్సిడీ గొర్రెలకు బదులు, లబ్ధిదారులకు నగదు బదిలీ చేయాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బోల్లం అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గొర్రెలు, మేకల పెంపకం దార్ల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు జిల్లా పశుసంవర్ధక శాఖ అడిషనల్ డైరెక్టర్ మల్లయ్యకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బొల్లం అశోక్ మాట్లాడుతూ, గొల్ల కురుమల సంక్షేమానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ సగం మందికే ఇచ్చారని, ఇంకా సగం మందికి ఇవ్వాల్సి ఉందని వారు గత నాలుగు సంవత్సరాలుగా ఎదురు చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మొదటి విడత గొర్రెల పంపిణీలో భారీగా అవినీతి జరిగిందని, నిబంధనలకు విరుద్ధంగా చిన్నపిల్లలు, ముసలి గొర్రెలు బలవంతంగా గొల్ల కురుమలకు అంటగట్టారని దాని వల్ల చాలా గొర్రెలు చనిపోయి ఆర్థికంగా నష్టపోయారని వారు అన్నారు. ఈ పథకం వల్ల గొల్ల కురుమల కంటే మధ్య దళారులు,

పశువైద్యులే ఎక్కువ లాభపడ్డారని వారు గుర్తుకు చేశారు. ఈ ప్రభుత్వం గొల్ల కురుమల అభివృద్ధి కోరుకునేది అయితే ఇప్పుడు చేపట్టబోయే గొర్రెల పంపిణీ పథకంలో రైతుబంధు పథకం మాదిరిగానే గొర్రెలకు బదులుగా గొల్ల కురుమల ఎకౌంట్లోకి నగదు బదిలీ చేసి అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని ప్రభుత్వాన్ని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం మహబూబాబాద్ జిల్లా కమిటీ గా డిమాండ్ చేయడం జరిగింది. నగదు బదిలీ కాకుండా గొర్రెల పంపిణీ చేస్తే రాష్ట్రవ్యాప్తంగా గొల్ల కురుమలందరినీ కూడగట్టుకుని పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు ప్రభుత్వంపై చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ వినతి పత్రం తీసుకున్న పశుసంవర్ధక శాఖ జిల్లా అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ మల్లయ్య, డాక్టర్ రాజేష్ రెడ్డి లు మాట్లాడుతూ ఈ వినతి పత్రాన్ని కలెక్టర్ కు ప్రభుత్వానికి చేరేలా చూస్తామని వారి ఈసందర్భంగా అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పరిషబోయిన మహేష్, జిల్లా నాయకులు చిన్నాల కట్టయ్య, ఎడ్ల శ్రీనివాస్, పూజారి వెంకటేష్ ,ఆమదగాని దామోదర్, గోండ్రు మురళి, సందీప్, సాయిమల్లు, ఎల్లయ్య, మహేష్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ముప్వన్నెల స్ఫూర్తిని క్షేత్రస్థాయికి చేర్చండి

న్యూఢిల్లీ, ఆగష్టు 4: భారత స్వాతంత్ర్య సంగ్రామం, తదనంతరం జాతి నిర్మాణంలోనూ ముప్వన్నెల జాతీయ పతాకం పోషించిన పాత్ర స్ఫూర్తిదాయకమని గౌరవ భారత ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. భారతదేశ స్వాతంత్ర్య సిద్ధికి 75 ఏళ్లు పూర్తవుతున్న ప్రత్యేకమైన సందర్భంలో త్రివర్ణ పతాకం స్ఫూర్తిని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడంలో పార్లమెంటు సభ్యులు, కేంద్ర మంత్రులు సహా ప్రతి భారతీయుడు కృషిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

భారతదేశ అస్తిత్వంలో సంస్కృతి, సంప్రదాయాలతోపాటు జాతీయవాద భావన ఎంతో కీలకమన్న ఉపరాష్ట్రపతి, ఈ భావనను అనుక్షణం మనకు గుర్తుచేయడంలో ముప్వన్నెల పతాకం ప్రేరణాత్మకమని పేర్కొన్నారు. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా భారతీయులమంతా ఒక్కటే అనే భావనను ముందుకు తీసుకెళ్లాలన్నారు.

బుధవారం ఢిల్లీలో ఎర్రకోట ప్రాంగణం నుంచి తిరంగా బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన ఉపరాష్ట్రపతి అంతకుముందు బైక్ ర్యాలీకి వచ్చిన ఎంపీలు, ఎమ్మెల్యేలు, కేంద్రమంత్రులు, కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'హర్ ఘర్ తిరంగా' (ఇంటింటికీ ముప్వన్నెల) కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడిపైనా ఉందన్నారు. ఈ సందర్భంగా నిబంధనలకు అనుగుణంగా త్రివర్ణ పతాకం గౌరవాన్ని కాపాడుతూ క్రమశిక్షణతో జెండా వందనం చేయాలని ఆయన సూచించారు. దేశ స్వాతంత్ర్యం కోసం, ఐక్యత కోసం తన, మన, ధన, ప్రాణత్యాగాలు చేసిన వారందరినీ గుర్తుచేసుకుని వారి త్యాగాల స్ఫూర్తితో నవభారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. ముఖ్యంగా యువత మహనీయుల గురించి తెలుసుకోవాల్సిన అవసరాన్ని ఉపరాష్ట్రపతి నొక్కిచెప్పారు.

'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం సందర్భంగా సమాజంలో నెలకొన్న దురాచారాలను తరిమేయడంపైనా యువత దృష్టి సారించాలన్నారు. మహిళలకు సరైన గౌరవం కల్పించడంతోపాటు, దివ్యాంగులు, వెనుకబడిన వర్గాలకు చేయూతనందించినపుడే అందరినీ సమాజాభివృద్ధిలో భాగస్వాములు చేయగలమని ఉపరాష్ట్రపతి సూచించారు. సమృద్ధ భారత నిర్మాణానికి ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో కృషిచేయాలన్నారు.

ఈ కార్యక్రమాన్ని విజవయంతం చేసే విషయంలో కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ చేస్తున్న కృషిని ఉపరాష్ట్రపతి ప్రత్యేకంగా ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు శ్రీ ప్రహ్లాద్ జోషి, శ్రీ జి.కిషన్ రెడ్డి, శ్రీ పీయూష్ గోయల్, శ్రీ అనురాగ్ ఠాకూర్, శ్రీ గజేంద్ర షెకావత్, శ్రీ అర్జున్ రామ్ మేఘ్వాల్, పలువురు ఎంపీలు, ర్యాలీలో పాల్గొనేందుకు పెద్దసంఖ్యలో వచ్చిన ఔత్సాహికులు పాల్గొన్నారు

2070 నాటికి ఉద్గారాలను పూర్తిగా నిర్మూలించాలన్న లక్ష్య సాధన దిశలో పెద్ద ముందడుగు

న్యూఢిల్లీ, ఆగష్టు 4: వాతావరణ మార్పులపై భారతదేశం అందించే సహకారంపై జాతీయ స్థాయిలో చర్చించి ఆమోదించిన తీర్మానాన్ని (ఎన్ డిసి) వాతావరణ మార్పులపై ఏర్పాటైన ఐక్యరాజ్యసమితి ఫ్రేమ్‌వర్క్ కన్వెన్షన్ (యూఎన్ ఎస్ సీసీసీ) కి నివేదించే ప్రతిపాదనకు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం ఆమోదం తెలిపింది.

పారిస్ ఒప్పందం ప్రకారం అంగీకరించిన విధంగా వాతావరణంలో వస్తున్న మార్పులను ఎదుర్కొనేందుకు ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న ప్రయత్నాలకు భారతదేశం తన వంతు సహకారాన్ని అందించేందుకు ఎన్ డిసి అవకాశం కలిగిస్తుంది. ఈ చర్యల వల్ల కర్బన ఉద్గారాలను తగ్గించేందుకు భారతదేశం అమలు చేస్తున్న కార్యక్రమాలు మరింత పటిష్టంగా అమలు జరుగుతాయి. యూఎన్ ఎస్ సీసీసీ నిర్దేశించిన మార్గదర్శకాలు,

నిబంధనలకు లోబడి భారత దేశం తన ప్రయోజనాలను పరిరక్షించుకుని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రణాళిక రూపొందించికునేందుకు వీలవుతుంది.

పర్యావరణ పరిరక్షణ కోసం యునైటెడ్ కింగ్‌డమ్‌లోని గ్లాస్గోలో జరిగిన యునైటెడ్ నేషన్స్ ఫ్రేమ్‌వర్క్ కన్వెన్షన్ ఆన్ క్లైమేట్ చేంజ్ (జఙఔఈఅఅ) 26 వ కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్ (కాప్ 26)లో భారతదేశం, ప్రపంచానికి ఐదు అమృత మూలకాలను (పంచామృతం) ప్రతిపాదించింది. పర్యావరణ పరిరక్షణ చర్యలను వేగవంతం చేయాలని కోరింది. కాప్ 26 లో ప్రతిపాదించిన 'పంచామృతం' విధానానికి ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా మార్పులు చేర్పులు చేసి నూతన నవీన విధానాన్ని భారతదేశం సిద్ధం చేసింది. నూతన 'పంచామృతం' కార్యరూపం సల్చేందుకు అవకాశం కల్గిస్తుంది. దీని ద్వారా భారతదేశం తానూ నిర్దేశించుకున్న పర్యావరణ లక్ష్యాలను సాధించగలుగుతుంది. కర్బన ఉద్గారాలను 2070 నాటికి నికర-సున్నా స్థాయికి తగ్గించాలన్న భారతదేశ దీర్ఘకాలిక లక్ష్యాన్ని సాధించే దిశగా ఈ నవీకరణ కూడా ఒక అడుగుగా ఉంటుంది.

2015 అక్టోబర్ రెండున వాతావరణ మార్పులపై రూపొందించిన ప్రతిపాదనలను యూఎన్ ఎస్ సీసీసీ సమావేశంలో భారతదేశం ప్రవేశపెట్టింది. 2015 తీర్మానంలో ఎనిమిది లక్ష్యాలను చేర్చడం జరిగింది. 2030 నాటికి ఈ లక్ష్యాలను చేరుకోవాలని ప్రతిపాదించారు. మొత్తం విద్యుత్ అవసరాల్లో 40% అవసరాలను శిలాజ రహిత మూలాల నుంచి ఉత్పత్తి చేయడం, 2005 స్థాయిలతో పోలిస్తే జీడీపీ లో ఉద్గారాల తీవ్రతను 33 నుంచి 35 శాతానికి తగ్గించడం, అడవులు, చెట్లను ఎక్కువగా పెంచడం ద్వారా 2.5 నుండి 3 బిలియన్ టన్నుల బొగ్గుపులును వాయువు (అూ2)కి సమానమైన అదనపు కార్బన్ సింక్‌ను సృష్టించడం లక్ష్యాలుగా నిర్దేశించడం జరిగింది.

నవరించి నవీకరించిన ప్రతిపాదన ప్రకారం భారతదేశం తన జీడీపీ లో ఉద్గారాల తీవ్రతను 2005 స్థాయి నుండి 2030 నాటికి 45 శాతానికి తగ్గించడానికి కట్టుబడి ఉంది. 2030 నాటికి శిలాజ ఇంధనం ఆధారిత ఇంధన వనరుల నుండి 50 శాతం సంచిత విద్యుత్ శక్తి స్థాపిత సామర్థ్యాన్ని సాధించాలని నిర్ణయించింది. వాతావరణ మార్పుల ప్రభావం వల్ల కలుగుతున్న నష్టాల నుంచి పేద, బలహీన వర్గాలను రక్షించి వారికి సుస్థిరమైన జీవన విధానాలను అందించాలన్న ప్రధాన మంత్రి ఆకాంక్ష కార్యరూపం దాల్చేందుకు మంత్రివర్గం తీసుకున్న నిర్ణయం సహకరిస్తుంది. వాతావరణ మార్పులను ఎదుర్కోవడంలో కీలక పాత్ర పోషించే 'లైఫ్'- 'లైఫ్‌స్టైల్ ఫర్ ఎన్విరాన్‌మెంట్' అమలు కోసం ప్రజా ఉద్యమం ప్రారంభించి సంప్రదాయాలు మరియు పరిరక్షణ మరియు నియంత్రణ విలువల ఆధారంగా ఆరోగ్యకరమైన మరియు స్థిరమైన జీవన విధానాన్ని రూపొందించేందుకు ప్రభుత్వ నిర్ణయం దోహదపడుతుంది. గ్రీన్ హౌస్ వాయువుల ప్రభావం లేని ఆర్థిక అభివృద్ధి సాధించాలన్న భారతదేశ లక్ష్యాన్ని ఈ తీర్మానం మరోసారి స్పష్టం చేస్తుంది.

విభిన్నమైన బాధ్యతలు మరియు సంబంధిత సామర్థ్యాల సూత్రం ఆధారంగా జాతీయ పరిస్థితులను అధ్యయనం చేసిన అనంతరం ప్రతిపాదనలో మార్పు చేయడం జరిగింది. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడంతో పటు కర్బన ఉద్గారాలను తగ్గించాలన్న లక్ష్యానికి భారతదేశం కట్టుబడి ఉంది.

వాతావరణ మార్పుల అంశంలో జీవన శైలి కీలకంగా ఉంటుంది. దీనిని గుర్తించిన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ కాప్ 26 ఒక పదంతో కూడిన విధానాన్ని ప్రతిపాదించారు. పర్యావరణహిత జీవనశైలి ని శ్రీ మోదీ లైఫ్ (ఒఎఈఇ) గా వర్ణించారు. పర్యావరణానికి ఎటువంటి హాని కలిగించకుండా జీవించడమే పర్యావరణహిత జీవనశైలి విధానంగా ఉంటుంది. ప్రజా సంక్షేమం ధ్యేయంగా వాతావరణ మార్పులను ఎదుర్కునే వ్యూహాలను సిద్ధం చేయడానికి భారతదేశం ప్రతిపాదించిన నూతన విధానం సహకరిస్తుంది.

2021-30 మధ్య కాలంలో పరిశుద్ధ ఇంధన వనరుల వినియోగానికి భారతదేశం అమలు చేస్తున్న చర్యలను కూడా ప్రతిపాదనలో పొందుపరిచారు. పర్యావరణ పరిరక్షణ కోసం అందిస్తున్న పన్ను రాయితీలు, పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగానికి అందిస్తున్న ప్రోత్సాహకాలు, ఉత్పాదకత తో ముడిపడిన ప్రోత్సాహకాలు తదితర అంశాలను ప్రస్తావించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న చర్యల వల్ల ఉత్పత్తి పెరిగి, ఎగుమతులు ఎక్కువ అవుతాయి. పునరుత్పాదక ఇంధన వనరులు వినియోగించే పరిశ్రమలు, విద్యుత్ వాహనాల తయారీ,గ్రీన్ హైడ్రోజన్ లాంటి రంగాలలో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి . సవరించిన పర్యావరణ పరిరక్షణ ప్రణాళిక 2021-2030 మధ్య కాలంలో రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల సహకారంతో సంబంధిత మంత్రిత్వ శాఖలు/విభాగాలు అమలు చేసే కార్యక్రమాలు, పథకాల ద్వారా అమలు జరుగుతాయి.

నూతన విధానాల అమలుకు సంబంధించి ఇప్పటికే చర్యలు ప్రారంభించిన ప్రభుత్వం వీటివల్ల ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి ప్రణాళిక రూపొందించింది. నీరు, వ్యవసాయం, అటవీ, శక్తి మరియు సంస్థ, స్థిరమైన చలనశీలత మరియు గృహ నిర్మాణ, వ్యర్థాల నిర్వహణ, వృత్తాకార ఆర్థిక వ్యవస్థ మరియు వనరుల సామర్థ్యం మొదలైన అనేక రంగాలలో ఈ పథకాలు అమలు జరుగుతాయి. గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాల ప్రభావం లేని ఆర్థిక వృద్ధిని సాధించడం లక్ష్యంగా భారతదేశం కార్యక్రమాలు,పథకాలను అమలు చేస్తుంది. 2030 నాటికి ఉద్గారాలను పూర్తిగా తగ్గించడానికి అమలు జరుగుతున్న చర్యల్లో భారతీయ రైల్వే కీలక పాత్ర పోషిస్తుంది. నికర జీరో లక్ష్యం ఏటా 60 మిలియన్ టన్నుల ఉద్గారాలను తగ్గించడానికి భారతీయ రైల్వే ప్రణాళిక రూపొందించి అమలు చేస్తోంది. అదేవిధంగాఎల్ఈడీ బల్బుల వినియోగం వల్ల ఏటా 40 మిలియన్ టన్నుల ఉద్గారాల విడుదల తగ్గుతుంది.

భారతదేశం అమలు చేస్తున్న వాతావరణ చర్యలకు అవసరమైన నిధులను ఇప్పటివరకు దేశీయ వనరుల నుండి ఎక్కువగా సమకూర్చబడ్డాయి. అయితే, పారిస్ ఒప్పందం ప్రకారం వాతావరణ మార్పులను ఎదుర్కొనేందుకు అమలు చేసే పథకాలు, కార్యక్రమాల అమలు ,సాంకేతిక పరిజ్ఞానాన్ని బదిలీ చేయడం లాంటి అంశాలకు అవసరమయ్యే నిధులను అభివృద్ధి చెందిన దేశాలు అందించవలసి ఉంటుంది. అంతర్జాతీయ ఆర్థిక వనరులు మరియు సాంకేతిక సహకారం నుంచి తగిన వాటా పొందే హక్కును భారతదేశం కలిగి ఉంటుంది. భారతదేశం రూపొందించిన నూతన విధానం ఏ రంగానికి సంబంధించిన నిర్దిష్ట ఉపశమన బాధ్యత లేదా చర్యకు కట్టుబడి ఉండదు. మొత్తం ఉద్గార తీవ్రతను తగ్గించడం మరియు కాలక్రమేణా ఆర్థిక వ్యవస్థ శక్తి సామర్థ్యాన్ని మెరుగుపరచడం అదే సమయంలో సమాజంలోని బలహీన బడుగు వర్గాల సంక్షేమానికి భారతదేశం కృషి చేస్తుంది.

ఈటలకు నూకలు చెల్లాయి : గెల్లు శ్రీనివాస్ యాదవ్

కరీంనగర్ , ఆగష్టు 4: (నేటినిజం ప్రతినిధి): మంత్రిని చేసిన సీఎం కేసీఆర్‌ను ఓడిస్తా అనడానికి నీకు నోరెలా వచ్చింది ఈటల అని టీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హుజురాబాద్‌కు ఈటల, తెలంగాణకు సంజయ్ చేసింది ఏమైనా ఉందా అని ప్రశ్నించారు. హుజురాబాద్‌లో ఈటలకి నూకలు చెల్లాయని అన్నారు. నేను గెలిస్తే హుజురాబాద్‌కు మెడికల్ కాలేజ్ తీసుకొచ్చేవాడిని.. దమ్ముంటే ఈటల నువ్ హుజురాబాద్ మెడికల్ కాలేజీ తీసుకురా.. హుజురాబాద్ టీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిని నేనే అని శ్రీనివాస్ యాదవ్ చెప్పుకొచ్చారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి : మంత్రి హరీష్ రావు

సిద్ధిపేట, ఆగష్టు 4: సిద్ధిపేట జిల్లాలోని గురుకుల పాఠశాలలో విద్యా బోధన జరుగుతున్న తీరును రాష్ట్ర మంత్రి హరీశ్ రావు అడిగి తెలుసుకున్నారు. ఏన్సాన్ పల్లి గ్రామంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను మంత్రి హరీశ్ రావు ఆకస్మికంగా సందర్శించారు. ప్రధానంగా పాఠశాలలో భోజనం అందుతున్న విషయమై విద్యార్థినీలను ఆరా తీశారు. గురుకుల పాఠశాల పరిసర ప్రాంతాలను సందర్శించి, క్యాంపస్ కలియ తిరిగి చూశారు. ఈ మేరకు విద్యార్థినీలతో కాసేపు ఆత్మీయతతో వారి విద్యా బోధన పై ముచ్చటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు.

జగనన్న తోడుతో.. 15,03,558మందికి లబ్ధి..



అమరావతి, ఆగష్టు 4: ఏపీ సీఎం జగన్ క్యాంపు కార్యాలయంలో జగనన్న తోడు కార్యక్రమం నిర్వహించారు. చిరు వ్యాపారులకు, సంప్రదాయ, చేతివృత్తి కళాకారులకు రూ. 10వేల చొప్పున వడ్డీలేని రుణాల పథకం వరుసగా ఐదోసారి అమలు చేశారు. కొత్తగా సుమారు 3.95 లక్షలమందికి రూ.395 కోట్ల వడ్డీలేని రుణాలు బటన్ నొక్కి వారి ఖాతాల్లో సీఎం జమచేశారు. గత ఆరు నెలలకు సంబంధించి సకాలంలో రుణాలు చెల్లించిన వారికి రూ.15.96 కోట్ల వడ్డీని కూడా సీఎం విడుదల చేశారు. ఇప్పటివరకూ ఈ పథకం కింద 15,03,558 లక్ష లమందికి రూ.2,011 కోట్ల వడ్డీలేని రుణాలు అందజేశారు. ఈ విషయాన్ని సీఎంఓ కూ యాప్ ద్వారా తెలిపింది.

మోసపూరితంగా రూ.8 కోట్ల ఐటిసిని వినియోగించుకున్నందుకు ఒకరిని అరెస్టు చేసిన సిజిఎస్‌టి ఢిల్లీ వెస్ట్ అధికారులు

న్యూఢిల్లీ, ఆగష్టు 4: ఒక హెచ్చరిక ఆధారంగా, ఎం/ఎ స్ నియతి స్టీల్స్‌కి వ్యతిరేకంగా సిజిఎస్‌టి ఢిల్లీ వెస్ట్ కమిషనరేట్ దర్యాప్తు చేపట్టింది. పైన పేర్కొన్న సంస్థ రోజువారీ లావాదేవీలను, నిర్వహణను తానే చూసుకుంటానని శ్రీ కరణ్ కుమార్ అగర్వాల్ అనే వ్యక్తి తన స్వచ్ఛంద ప్రకటనలో పేర్కొన్నారు. ఉనికిలో లేని సంస్థలను అడ్డుపెట్టుకుని పైన పేర్కొన్న సంస్థ రూ. 7.7 కోట్ల మేరకు ఐటిసిని వినియోగించుకుంది.

మరింత లోతైన దర్యాప్తు, విశ్లేషణాత్మక ఉపకరణాలను ఉపయోగించడం ద్వారా ఆరు సంస్థలు శ్రీ కరణ్ కుమార్ అగర్వాల్‌తో లంకెను కలిగి ఉన్నాయని తెలుసుకున్నారు. ఈ సంస్థలు రూ. 292 కోట్ల విలువైన సరుకులేని ఇన్‌వాయిస్‌ల ద్వారా సంయుక్తంగా రూ. 52 కోట్ల మేరకు ఉనికిలో లేని సంస్థల నుంచి అర్హత లేని/ అనుమతించలేని ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్‌ను వినియోగించుకున్నారు. ఈ 6 సంస్థలలోనూ ధ్రువీకరణ కోసం తాను తన ఆధార్‌ను ఉపయోగించి, ఇందులో కొన్ని సంస్థలలో సరుకును అందుకోకుండానే సరుకులేని ఇన్‌వాయిస్‌లను జారీ చేశానని శ్రీ కరణ్ కుమార్ అగర్వాల్ తన స్వచ్ఛంద ప్రకటనలో అంగీకరించారు. దానితో పాటుగా, ఇన్‌వాయిస్‌ల పన్నువిధించదగిన విలువలో 3 నుంచి 4% కమిషన్ కోసం సరుకులేని ఇన్‌వాయిస్‌లను జారీ చేయడంలో జోక్యాన్ని కలిగి ఉన్నానని అంగీకరించారు.

అర్హత లేని/ అనుమతించలేని ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్‌ను వినియోగించుకోవడంలో తన జోక్యాన్ని స్వయంగా అంగీకరించడం, దానికి డాటా విశ్లేషణ ధృవ పరిచిన క్రమంలో కరణ కుమార్ అగర్వాల్‌ను సిజిఎస్‌టి చట్టం, 2017లోని సెక్షన్, రెడ్ విత్ సెక్షన్ 69 కింద కు వచ్చే నేరాలకు అరెస్టు చేయగా, ఎల్‌డి. ఎసిఎంఎం కోర్టు అతడికి 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్‌ను విధించింది. తదుపరి దర్యాప్తు పురోగమనంలో ఉంది.

కావ్యగానం - 64



ఖండాంతర కవిత్వం

వి.ఆర్. విద్యార్థి

ముఖ్యఅతిథి:
శ్రీ జూలూరు గౌరీశంకర్
అధ్యక్షులు,
తెలంగాణ సాహిత్య అకాడమి

ఆత్మీయ అతిథి:
డాక్టర్ మామిడి హరికృష్ణ
కార్యదర్శి, తెలంగాణ సాహిత్య అకాడమీ
సంచాలకులు, భాషా సాంస్కృతిక శాఖ
తెలంగాణ ప్రభుత్వం

తేది, సమయం:
07.08.2022 ఆదివారం
సాయంత్రం 5 గంటలకు
అంతర్జాల వేదికలో...

Zoom Meeting
Meeting ID: 281 858 9873
Passcode: 223344

నిర్వహణ:
తెలంగాణ సాహిత్య అకాడెమీ సౌజన్యంతో..
తెలుగు భాషా చైతన్య సమితి
లక్ష్య సాధన ఫౌండేషన్

సెంట్రల్ బ్యూరో ఆఫ్ నార్కోటిక్స్ హర్యానాలోని కర్నాల్‌లో అక్రమ డ్రగ్స్ తయారీ కిచెన్ ల్యాబ్‌ను కార్యకలాపాల్ని చేధించింది

న్యూఢిల్లీ, ఆగష్టు 4: నిర్దిష్ట సమాచారం మేరకు సెంట్రల్ బ్యూరో ఆఫ్ నార్కోటిక్స్ న్యూఢిల్లీ విబాగం అధికారులు 05/07/2022న హర్యానా రాష్ట్రంలోని కర్నాల్‌లో దాడి చేసి డిఫెనాక్సిలేట్‌తో కూడిన మాదకద్రవ్యాలను తయారు చేస్తున్న రహస్య కిచెన్ ల్యాబ్‌ను కార్యకలాపాలను చేధించారు. ప్రివెంటివ్ అండ్ ఇంటెలిజెన్స్ సెల్, సెంట్రల్ బ్యూరో ఆఫ్ నార్కోటిక్స్, న్యూఢిల్లీ వారు హర్యానాలోని కర్నాల్ సెక్టార్ - 6, ఇంటి నెంబరు. 323లో మాదకద్రవ్యా తయారు చేస్తున్న రహస్య కిచెన్ ల్యాబ్‌ను కార్యకలాపాలను అధికారులు చేధించారు.

దీనికి సంబంధించి మనోజ్ కుమార్ సన్ ఆఫ్ గుల్షన్ కుమార్‌ను అరెస్టు చేశారు. ఈ సోదాలలో మొత్తంగా 45.855 కిలోల మేర డైఫెనాక్సిలేట్ మిక్స్ మందును 7.240 కిలోల డైఫెనాక్సిలేట్ మాత్ర, 19,000 నిమెసులైడ్ మాత్రల్ని స్వాధీనం చేసుకున్నారు. నిమెసులైడ్ మాత్రలు నార్కోటిక్స్ పౌడర్‌లో పదార్థంగా ఉపయోగించబడ్డాయి. డైఫెనాక్సిలేట్ అనేది నార్కోటిక్ డ్రగ్స్ ఎన్‌డీపీఎస్ చట్టంలో పేర్కొన్నప్ర

రోడ్ల అభివృద్ధికి నిధులు ఇవ్వండి : -ఎంపీ డాక్టర్ గురుమూర్తి

తిరుపతి, ఆగష్టు 4: తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ తిరుపతి ఎంపీ డాక్టర్ గురుమూర్తి గురువారం ఢిల్లీలో కేంద్ర రోడ్డు రవాణా రహదారుల శాఖా మంత్రితో భేటీ అయ్యారు. తిరుపతి పార్లమెంట్ పరిధిలో రహదారుల అభివృద్ధి గూర్చి ఆయనకు వివరించారు. పలు కొత్త రహదారుల నిర్మించాల్సిన ఆవశ్యకత గూర్చి ఆయన దృష్టికి తీసుకెళ్లారు.. పూతలపట్టు నుండి నాయుడుపేట వరకు 6 లేన్ల గా విస్తరింపబడుతున్న జాతీయ రహదారి ? 71లో రామానుజపల్లి కూడలి, అవిలాల క్రాస్, తనపల్లి క్రాస్, దగ్గర నిత్యం రద్దీ ఎక్కువగా ఉంటుందని చుట్టూ పక్కల గ్రామాల నుండి తమ వ్యవసాయ ఉత్పత్తులని ఈ మార్గాల ద్వారా తిరుపతి పట్టణానికి చేరవేస్తారని, అలాగే నిత్యం వేల సంఖ్యలో విద్యార్థులు ఈ మార్గాల ద్వారా ప్రయాణిస్తూ ఉంటారన్నారు. రేణిగుంట మండలం కురకాల్వ దగ్గర స్విమ్స్ కి కేటాయింపబడిన స్థలం ఉండటంతో అక్కడ రిహాబిలిటేషన్ సెంటర్ నిర్మించాలని ప్రతిపాదనలు సిద్ధమయ్యాయని పైన మూడు ప్రదేశాలలో రోడ్డు కమ్ ఓవర్ బ్రిడ్జిలు మంజూరు చేయాలని విన్నవించారు.. ఈ రహదారి తిరుపతి పార్లమెంట్ పరిధిలో 57 కి.మిగా ఉందని ఇందులో వివిధ ప్రదేశాలలో 29 కి.మి కు మాత్రమే సర్వీస్ రోడ్ మంజూరు అయ్యిందని ఈ జాతీయ రహదారిలో భారీ ట్రాఫిక్ ఉండడం వలన రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని పూర్తిగా సర్వీస్ రోడ్డు నిర్మించిన యెడల ప్రమాదాలు నివారించవచ్చని ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. నాయుడుపేట నుండి అంటే పండ్లూరు, పున్నేపల్లి, కరబల్లవోలు, మనవలి, సగుటూరు గ్రామాలకు వెళ్లే మార్గంలో శిథిలావస్థలో ఉన్న వంతెన అప్ గ్రేడేషన్ కోసం 46 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు చేయడం జరిగినదని చెప్పారు ఈ వంతెన పూర్తయితే సంబంధిత గ్రామాల ప్రజలకు చాలా ఉపయుక్తంగా ఉంటుందని ఆయన అన్నారు.

తమిళనాడులోని పలు ప్రాంతాలనుంచి ఎంతో ప్రాముఖ్యత కలిగిన శ్రీకాళహస్తి పట్టణానికి అనునిత్యం వేల సంఖ్యలో భక్తులు ప్రయాణిస్తారని, ఈ ప్రాంతంలోని శ్రీ సిటీ పారిశ్రామికవాడ వలన తడ నుంచి శ్రీకాళహస్తి మీదుగా భారీ వాహనాలు ప్రయాణిస్తుంటాయని ఈ రోడ్డు ప్రమాదకరమైన మలుపులతో ఉంటుందని ఈ రహదారిపై గతంలో కంటే రద్దీ రెట్టింపు అయ్యిందని ట్రాఫిక్ తీవ్రత ఎక్కువైందని ఈ రహదారిని జాతీయ రహదారిగా గుర్తించి త్వరితగతిన రహదారిని విస్తరించేందుకు చర్యలు తీసుకోవాలని అభ్యర్థించడం జరిగిందని ఎంపీ తెలియజేసారు. అలాగే మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాల గూర్చి కూడా ఆయనకు ప్రతిపాదనలు సమర్పించామని అందుకు మంత్రి నితిన్ఎం గడ్కరీ సానుకూలంగా స్పందించారని ఎంపీ గురుమూర్తి తెలియజేసారు.

మంగపేట మండలంలో జోరుగా CMR చెక్కులు పంపిణీ

-ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరం
-టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మంగపేట మండల పార్టీ అధ్యక్షులు ex ఎంపీటీసీ సర్పంచ్
-ములుగు జిల్లా అధ్యక్షులు, జడ్పీ చైర్మన్ మరియు నియోజకవర్గ ఇన్చార్జి గౌరవ శ్రీ కుసుమ జగదీశ్వర్ గారి చొరవతో మంజూరైన

ములుగు , ఆగష్టు 4: (నేటినిజం ప్రతినిధి): సిఎంఆర్ఎఫ్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మంగపేట మండలం బుచ్చంపేట గ్రామానికి చెందిన, గడ్డం వెంకటమ్మ కు (57వేల ,500 వందల రూపాయలు) సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును, శనగకుంట గ్రామానికి చెందిన షేక్ అమిర్ పాష కు (40వేల రూపాయల) చెక్కును, సీనియర్ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు వలీ ఎంపీటీసీ సర్పంచ్, కుడుముల లక్ష్మీనారాయణ లబ్ధిదారులకు అందజేశారు, వారు మాట్లాడుతూ సహాయనిది తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలకు వర ప్రాధాన్యతగా ఉందన్నారు, అన్ని వర్గాల ప్రజలకు అండగా ముఖ్యమంత్రి గౌరవ శ్రీ కేసీఆర్ గారి పరిపాలన కొనసాగుతుంది, ప్రైవేటు హాస్పిటల్లో వైద్యం పొంది ఆర్థికంగా అప్పుల పాలైన వారిని ఆదుకునే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన పేదల అభ్యున్నతినికి ఉపయోగపడుతుందన్నారు, ,ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మంగపేట మండల పార్టీ అధ్యక్షులు వలీ ఎంపీటీసీ సర్పంచ్ కుడుముల లక్ష్మీనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి గుండెటి, రాజుయాదవ్,ఖంఆూ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, జీవవైవిధ్య డైరెక్టర్ కర్రి శ్యాంబాబు, ఖంఆూ డైరెక్టర్, చిట్టిమల్ల రజిత, నర్రా శ్రీధర్, ,మండల నాయకులు చిట్టిమల్ల సమ్మయ్య,కుంట ఏడుకొండలు,ఆత్మ డైరెక్టర్ అమిలి చంద్రం,ూా ఇవశ్రీశ్రీ మండల అధ్యక్షులు మల్లూరు దేవస్థానం డైరెక్టర్, తోలెం నర్సింహారావు, మల్లూరు దేవస్థానం డైరెక్టర్ గాదె శ్రీనివాస చారి, బుచ్చంపేట గ్రామ కమిటీ అధ్యక్షులు బూర్గుల వెంకటమల్లు, నర్సింహసాగర్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఉడుగుల శ్రీనివాస్ యాదవ్ ,తిమ్మంపేట గ్రామ అధ్యక్షులు ఎగ్గడి అర్జున్,మండల యూత్ ఉపాధ్యక్షులు గౌని రమేష్ , యూత్ నాయకులు, జనపట్ల విష్ణు. గంధం కిషోర్,పార్టీ కార్యకర్తలు, మండల రమేష్, పిట్టల సత్యం, బంటు రాములు, గడ్డం సంతోష్, బొడ్డు వీరన్న, కంపెనీ సత్యం, గడ్డం మల్లయ్య మండల సోషల్ మీడియా ఇన్చార్జి గుడివాడ శ్రీహరి,తదితరులు పాల్గొన్నారు

కొగిల మహేష్ కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర ఫుడ్స్ కార్పొరేషన్ చైర్మన్ రాజీవ్ సాగర్

ములుగు , ఆగష్టు 4: (నేటినిజం ప్రతినిధి): ములుగు నియోజకవర్గ తెరాసా యువజన విభాగం నియోజకవర్గ ఇంచార్జి కోగిల మహేష్ గారి తండ్రి గారు మరణించగా ఇటీవల జరిగిన మొదటి వర్ధంతి కార్యక్రమానికి వర్షాభావ పరిస్థితుల్లో హాజరు కాలేక పోయిన రాష్ట్ర ఫుడ్స్ కార్పొరేషన్ చైర్మన్ రాజీవ్ సాగర్ గారు ఈరోజు ములుగు జిల్లా కేంద్రంలోని కోగిల మహేష్ గారి నివాసానికి వెళ్లి పరామర్శించారు.....కుటుంబ సభ్యులను ఓదార్చి జాగృతి అధ్యక్షురాలు,ఓఒఅ కల్వకుంట్ల కవిత గారు మేము మహేష్ కుటుంబానికి స్వంత కుటుంబ సబ్యుల్లా తొడుంటామని తెలిపారు.....

ఉద్యమ సమయంలో జాగృతి సంస్థలో అత్యంత కీలకంగా పని చేసిన నాయకుడు సోదరుడు మహేష్ అని తనతో ఉన్న సాన్నిహిత్యాన్ని తెలిపారు.....నాటి నుండి నేటి వరకు తెరాసా లో క్రియాశీలకంగా ఉంటున్న యువకుడు మహేష్ కి భవిష్యత్ లో మరిన్ని అవకాశాలు రావాలని అందుకోసం అన్ని రకాలుగా సహరిస్తమని తెలిపారు.....

రాష్ట్ర ఫుడ్స్ కార్పొరేషన్ చైర్మన్ గా భాధ్యతలు తీసుకొని తొలిసారిగా ములుగు జిల్లాకి విచ్చేసిన రాజీవ్ సాగర్ గారిని కోగిల మహేష్ శాలువాతో సత్కరించారు....

ఈ కార్యక్రమంలో జాగృతి రాష్ట్ర నాయకులు దొనికేన కుమారస్వామి,జాగృతి ములుగు జిల్లా అధ్యక్షులు పొరిక రవీందర్,భూపాల్ పల్లి అధ్యక్షురాలు పంకుడోతు జ్యోతి,స్థానిక ఎంపీటీసీ గొర్రె సమ్మయ్య, బండారు సురేష్, బీతీబట నాయకులు ఐలేష్ కుమార్,అధికార ప్రతినిధి అంతటి రాము,ముడిగే రాజ్ కుమార్,రవి రామన్,సేవాలల్ రాష్ట్ర నాయకులు రాహుల్ నాయక్, ఇమ్రాన్,కార్తిక్,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

మరో రైతు స్నేహపూర్వక చర్యగా, 2022-23 చక్కెర సీజన్‌కు చెరకు రైతులకు చక్కెర మిల్లులు చెల్లించే చెరకు సరసమైన, ప్రోత్సాహక ధరకు ప్రభుత్వం ఆమోదం

మరో రైతు స్నేహపూర్వక చర్యగా, 2022-23 చక్కెర సీజన్ కు చెరకు రైతులకు చక్కెర మిల్లులు చెల్లించే చెరకు సరసమైన, ప్రోత్సాహక ధరకు ప్రభుత్వం ఆమోదంచెరకు రైతుల (గన్నా కిసాన్) ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని, గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ చక్కెర సీజన్ 2022-23 (అక్టోబర్ - సెప్టెంబర్) కు చెరకు హేతుబద్ధ , ప్రోత్సాహక ధర (ఎఫ్ ఆర్ పి) ను 10.25% ప్రాథమిక రికవరీ రేటుకు క్వింటాల్ కు రూ. 305 గా ఆమోదించింది, ఇది ప్రతి 0.05% కంటే ఎక్కువ రికవరీ రేటుకు రూ. 3.05/క్వింటాల్ కు ప్రీమియంను అందిస్తుంది. రికవరీలో ప్రతి 0.1% తగ్గుదలకు ఎఫ్ ఆర్ పి లో రూ. 3.05/ క్వింటాల్ తగ్గింపు ఉంటుంది.

అయితే, చెరకు రైతుల ప్రయోజనాలను పరిరక్షించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం రికవరీ 9.5% కంటే తక్కువగా ఉన్న చక్కెర మిల్లుల విషయంలో ఎలాంటి మినహాయింపు ఉండరాదని కూడా నిర్ణయించింది. అటువంటి రైతులకు 2021-22 ప్రస్తుత చక్కెర సీజన్లో క్వింటాల్ కు రూ.275.50 చొప్పున, 2022-23లో చెరకుకు క్వింటాల్ కు రూ.282.125 చొప్పున లభిస్తుంది.

2022-23 చక్కెర సీజన్ కు చెరకు ఉత్పత్తి ఏ2 + ఎఫ్ ఎల్ ఖర్చు (అంటే వాస్తవంగా చెల్లించిన అవుట్ కాస్ట్ ప్లస్ ఫ్యామిలీ లేబర్ ఇంప్యూటెడ్ వాల్యూ) రూ. 162/ క్వింటాల్ 10.25% రికవరీ రేటుతో రూ. 305/ క్వింటాల్ ఈ ఎఫ్ ఆర్ పి, ఉత్పత్తి ఖర్చు కంటే 88.3% ఎక్కువగా ఉంది, తద్వారా రైతులకు వారి ఖర్చు కంటే 50% కంటే ఎక్కువ రాబడిని ఇస్తుందనే వాగ్దానాన్ని ధృవీకరిస్తుంది. చక్కెర సీజన్ 2021-22 కంటే 2022-23 చక్కెర సీజన్ కోసం ఎఫ్ఆర్పి 2.6% ఎక్కువ.

కేంద్ర ప్రభుత్వ క్రియాశీల విధానాల

కారణంగా, చెరకు సాగు , చక్కెర పరిశ్రమ గత 8 సంవత్సరాలలో ఎంతో పురోగమించి ఇప్పుడు స్వీయ సుస్థిరత స్థాయికి చేరుకుంది. చక్కెర పరిశ్రమ, రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వ వివిధ విభాగాలు, అదేవిధంగా రైతులతో సకాలంలో ప్రభుత్వ జోక్యం ,సహకార సమిష్టి ఫలితం ఇది. ఇటీవలి సంవత్సరాల్లో షుగర్ సెక్టార్ కోసం ప్రభుత్వం తీసుకున్న ప్రధాన చర్యలు దిగువ పేర్కొన్న విధంగా ఉన్నాయి:

చెరకు రైతులకు ఖచ్చిత హామీ ధరను ధృవీకరించడం కోసం చెరకు ఎఫ్ ఆర్ పీ ని నిర్ధారిస్తారు .

గత 8 సంవత్సరాలలో ప్రభుత్వం ఎఫ్ ఆర్ పిని 34% కంటే ఎక్కువ పెంచింది.

చక్కెర ఎక్స్ మిల్ ధరలు పడిపోకుండా ,చెరకు బకాయిలు పేరుకుపోకుండా నిరోధించడం కోసం ప్రభుత్వం చక్కెర కనీస అమ్మకపు ధర (ఎం ఎస్ పి) అనే భావనను కూడా ప్రవేశపెట్టింది. (ఎం ఎస్ పి ప్రాథమికంగా 07-06-2018 నుంచి రూ. 29/ కే జి గా నిర్ణయించబడింది; 14-02-2019 నుంచి రూ. 31/ కే జి కు సవరించబడింది).

చక్కెర ఎగుమతిని సులభతరం చేయడానికి, బఫర్ స్టాక్స్ నిర్వహించడానికి, ఇథనాల్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంపొందించడానికి, రైతుల బకాయిలను క్లియరెన్స్ చేయడానికి చక్కెర మిల్లులకు ? 18,000 కోట్లకు పైగా ఆర్థిక సహాయం అందించారు.

ఇథనాల్ ఉత్పత్తి కోసం చక్కెరను మళ్లించడం చక్కెర మిల్లుల ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడానికి దారి తీసింది. తత్ఫలితంగా, వారు చెరకు బకాయిలను ముందుగానే చెల్లించ గలరు.

ఎగుమతులు ,చక్కెరను ఇథనాల్ కు మళ్లించడం వల్ల, చక్కెర రంగం స్వీయ-సుస్థిరమైనదిగా మారింది ఎగుమతి, బఫర్ కు బడ్జెటరీ మద్దతు మిల్లుల లిక్విడిటీని మెరుగుపరచడానికి అవసరం లేదు.

ఇంకా, గత కొన్ని చక్కెర సీజన్లలో చక్కెర రంగం కోసం తీసుకున్న వివిధ ఇతర చర్యల కారణంగా, అధిక దిగుబడినిచ్చే చెరకు రకాలను ప్రవేశపెట్టడం, డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థను అవలంబించడం, చక్కెర ప్లాంట్ ఇతర పరిశోధన -అభివృద్ధి కార్యకలాపాలను ఆధునీకరించడం, చెరకు సాగు విస్తీర్ణం, చెరకు ఉత్పత్తి, చెరకు క్రష్, చక్కెర ఉత్పత్తి దాని రికవరీ శాతం ,రైతులకు చెల్లింపు గణనీయంగా పెరిగింది.

రైతుల ఆదాయాన్ని పెంచడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది:

ఈ నిర్ణయం ద్వారా 5 కోట్ల మంది చెరకు రైతులు (గన్నా కిసాన్) , వారి మీద ఆధారపడిన వారికి, అలాగే చక్కెర మిల్లులు, సంబంధిత అనుబంధ కార్యకలాపాల్లో పనిచేస్తున్న 5 లక్షల మంది కార్మికులకు ప్రయోజనం చేకూరుతుంది. 9 సంవత్సరాల క్రితం, 2013-14 చక్కెర సీజన్ లో ఎఫ్ ఆర్ పి కేవలం రూ. 210/ క్వింటాల్ మాత్రమే. అలాగే చక్కెర మిల్లుల ద్వారా కేవలం 2397 ఎల్ ఎం టి చెరకును మాత్రమే కొనుగోలు చేసింది. చెరకును చక్కెర మిల్లులకు విక్రయించడం ద్వారా రైతులకు కేవలం రూ.51,000 కోట్లు మాత్రమే అందుతున్నాయి. అయితే, గ త 8 సంవత్సరాల లో ప్రభుత్వం ఎఫ్ ఆర్ పి ని 34% కంటే ఎక్కువ గా పెంచింది. ప్రస్తుత చక్కెర సీజన్ 2021-22లో రూ.1,15,196 కోట్ల విలువైన 3,530 లక్షల టన్నుల చెరకును చక్కెర మిల్లులు కొనుగోలు చేశాయి.

2022-23 చక్కెర సీజన్ లో చెరకు సాగు విస్తీర్ణం పెరగడం , చెరకు ఆ మచనా ఉత్పత్తి బట్టి 3,600 లక్షల టన్నులకు పైగా చెరకును చక్కెర మిల్లులు కొనుగోలు చేసే అవకాశం ఉంది, దీని కోసం చెరకు రైతులకు మొత్తం రెమిటెన్స్ రూ. 1,20,000 కోట్లకు పైగా ఉంటుందని అంచనా. ప్రభుత్వం తన రైతు అనుకూల చర్యల ద్వారా చెరకు రైతులు సకాలంలో వారి బాకీలను పొందేలా చూస్తుంది.

గత చక్కెర సీజన్ 2020-21లో సుమారు రూ.92,938 కోట్ల చెరకు బకాయిలు చెల్లించాల్సి ఉండగా, అందులో రూ.92,710 కోట్లు చెల్లించగా, కేవలం రూ.228 కోట్ల బకాయిలు మాత్రమే పెండింగ్ లో ఉన్నాయి.

ప్రస్తుత చక్కెర సీజన్ 2021-22లో రూ.1,15,196 కోట్ల చెరకు బకాయిల్లో రూ.1,05,322 కోట్లు రైతులకు చెల్లించారు. అందువలన, 91.42% చెరకు బకాయిలు క్లియర్ చేయబడ్డాయి, ఇది మునుపటి సీజన్ల కంటే ఎక్కువ.

ప్రస్తుత చక్కెర సీజన్ లో చక్కెర ఉత్పత్తిలో భారతదేశం బ్రెజిల్ ను అధిగమించింది. గత 8 సంవత్సరాలలో చక్కెర ఉత్పత్తిలో పెరుగుదలతో, భారతదేశం దేశీయ వినియోగానికి తన అవసరాలను తీర్చడమే కాకుండా, చక్కెరను కూడా స్థిరంగా ఎగుమతి చేస్తోంది, ఇది మన ద్రవ్యలోటును తగ్గించడంలో సహాయపడింది. గత 4 చక్కెర సీజన్లలో 2017-18, 2018-19, 2019-20 ఉ 2020-21, సుమారు 6 లక్షల మెట్రిక్ టన్నులు (ఎల్ ఎం టి), 38 ఎల్ ఎం టి , 59.60 ఎల్ ఎం టి , 70 ఎల్ ఎం టి చక్కెర ఎగుమతి జరిగింది. ప్రస్తుత చక్కెర సీజన్ 2021-22 లో 01.08.2022 వరకు సుమారు 100 ఎల్ ఎం టి చక్కెర ను ఎగుమతి చేశారు. ఇంకా ఎగుమతులు 112 ఎల్ ఎం టి లను చేరే అవకాశం ఉంది

ఇంధన రంగానికి దోహదపడుతున్న చెరకు రైతులు ,చక్కెర పరిశ్రమ

భారతదేశ 85% ముడి చమురు అవసరాలను దిగుమతుల ద్వారా తీరుస్తారు. అయితే ,ముడిచమురుపై దిగుమతి బిల్లును తగ్గించడానికి, కాలుష్యాన్ని తగ్గించడానికి, భారతదేశాన్ని పెట్రోలియం రంగంలో ఆత్మనిర్భర్ గా మార్చడానికి, ఇథనాల్ బ్లెండెడ్ విత్ పెట్రోల్ కార్యక్రమం కింద ఉత్పత్తిని పెంచడానికి ,పెట్రోల్ తో ఇథనాల్ ను కలపడానికి ప్రభుత్వం చురుకుగా ముందుకు సాగుతోంది. అదనపు చెరకును పెట్రోల్ తో కలిపిన ఇథనాల్ కు మళ్లించడానికి ప్రభుత్వం చక్కెర మిల్లులను ప్రోత్సహిస్తోంది, ఇది ఆకుపచ్చ ఇంధనంగా పనిచేయడమే కాకుండా ముడి చమురు దిగుమతి కారణంగా విదేశీ మారక ద్రవ్యాన్ని కూడా ఆదా చేస్తుంది. 2018-19, 2019-20 ,2020-21 చక్కెర సీజన్లలో, సుమారు 3.37 ఎల్ ఎం టి, , 9.26 ఎల్ ఎం టి, 22 ఎల్ ఎం టి చక్కెర ను ఇథనాల్ కు మళ్లించారు. ప్రస్తుత చక్కెర సీజన్ 2021-22లో, సుమారు 35 ఎల్ ఎం టి చక్కెరను మళ్లించవచ్చని అంచనా. 2025-26 నాటికి 60 ఎల్ ఎం టి కంటే ఎక్కువ చక్కెరను ఇథనాల్ కు మళ్లించాలని లక్ష్యంగా పెట్టుకుంది, ఇది అదనపు చెరకు సమస్యను పరిష్కరిస్తుంది. రైతులకు సకాలంలో చెల్లింపు జరుగుతుంది.

2022 నాటికి పెట్రోల్ తో ఫ్యూయల్ గ్రేడ్ ఇథనాల్ ను 10% ,2025 నాటికి 20% బ్లెండింగ్ చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

2014 సంవత్సరం వరకు, మొలాసిస్ ఆధారిత డిస్టిలరీల ఇథనాల్ స్వేదనం సామర్థ్యం 215 కోట్ల లీటర్లు మాత్రమే. అయితే, గ త 8 సంవత్సరాల లో ప్రభుత్వం చేసిన విధాన మార్పుల కారణంగా మొలాసిస్ ఆధారిత డిస్టిలరీల సామ ర్థ్యం 595 కోట్ల

లీటర్లకు పెరిగింది. 2014 లో 208 కోట్ల లీటర్లు ఉన్న గ్రెయిన్ ఆధారిత డిస్టిలరీల సామర్థ్యం ఇప్పుడు 296 కోట్ల లీటర్లకు పెరిగింది. 2014లో 421 కోట్ల లీటర్లుగా ఉన్న ఇథనాల్ ఉత్పత్తి సామర్థ్యం గత 8 ఏళ్లలో రెట్టింపు కాగా, 2022 జూలైలో 893 కోట్ల లీటర్లకు చేరింది. ఇథనాల్ ఉత్పత్తి సామర్థ్యాలను పెంపొందించడానికి బ్యాంకుల నుండి పొందిన రుణాల కోసం చక్కెర మిల్లులు / డిస్టిలరీలకు వడ్డీ రాయితీని కూడా ప్రభుత్వం విస్తరిస్తోంది. ఇథనాల్ రంగంలో సుమారు 41,000 కోట్ల పెట్టుబడులు పెడుతున్నారు. ఇది గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను సృష్టిస్తుంది.

ఇథనాల్ సరఫరా సంవత్సరం (ఇఎస్ వై) 2013-14 లో, ఓఎమ్ సిలకు ఇథనాల్ సరఫరా కేవలం 38 కోట్ల లీటర్లు మాత్రమే, బ్లెండింగ్ లెవల్స్ కేవలం 1.53% మాత్రమే. ఫ్యూయల్ గ్రేడ్ ఇథనాల్ ఉత్పత్తి , ఓ ఎం సి లకు దాని సరఫరా 2013-14తో పోలిస్తే 8 రెట్లు పెరిగింది. ఇథనాల్ సరఫరా సంవత్సరం 2020-21 (డిసెంబర్ - నవంబర్) లో, సుమారు 302.30 కోట్ల లీటర్ల ఇథనాల్ ఓఎంసిలకు సరఫరా చేయబడింది, తద్వారా 8.1% బ్లెండింగ్ స్థాయిలను సాధించింది.ప్రస్తుత ఇ ఎస్ వై 2021-22లో, మనం 10.17% బ్లెండింగ్ స్థాయిలను సాధించగలిగాము. ప్రస్తుత ఇ ఎస్ వై 2021-22లో పెట్రోల్ తో కలపడానికి చక్కెర మిల్లులు/ డిస్టిలరీల ద్వారా 400 కోట్ల లీటర్ల ఇథనాల్ సరఫరా అయ్యే అవకాశం ఉంది, ఇది 2013-14 లో సరఫరాతో పోలిస్తే 10 రెట్లు ఉంటుంది.

స్వీయ-సుస్థిరంగా చక్కెర పరిశ్రమ

ఇంతకు ముందు, చక్కెర మిల్లులు ఆదాయాలను సృష్టించడానికి చక్కెర అమ్మకాలపై ప్రధానంగా ఆధారపడేవి. ఏ సీజన్ లోనైనా మిగులు ఉత్పత్తి వాటి లిక్విడిటీని ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది, ఇది రైతుల చెరకు ధరల బకాయిలు పేరుకుపోవడానికి దారితీస్తుంది.

లిక్విడిటీని మెరుగుపరచడానికి ప్రభుత్వ జోక్యాలు నియతానుసారంగా చేయబడ్డాయి. ఏదేమైనా, మిగులు చక్కెరను ఎగుమతి చేయడానికి ,చక్కెరను ఇథనాల్ కు మళ్లించడానికి ప్రోత్సాహంతో సహా కేంద్ర ప్రభుత్వ క్రియాశీల విధానాల కారణంగా గత కొన్ని సంవత్సరాలుగా, చక్కెర పరిశ్రమ ఇప్పుడు స్వీయ-సుస్థిరంగా మారింది.

2013-14 నుంచి చక్కెర మిల్లుల ద్వారా ఇథనాల్ ను ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలకు (ఓఎంసీ) విక్రయించడం ద్వారా సుమారు రూ.49,000 కోట్ల ఆదాయం సమకూరింది. ప్రస్తుత చక్కెర సీజన్ 2021-22లో ఇథనాల్ ను ఓఎంసీలకు విక్రయించడం ద్వారా చక్కెర మిల్లుల ద్వారా సుమారు రూ.20,000 కోట్ల ఆదాయం సమకూరుతోంది. ఇది చక్కెర మిల్లుల లిక్విడిటీని మెరుగుపరిచింది, ఇది రైతుల చెరకు బకాయిలను క్లియర్ చేయడానికి వారికి వీలు కల్పించింది. చక్కెర, దాని ఉప ఉత్పత్తుల అమ్మకం, ఓ ఎం సి లకు ఇథనాల్ సరఫరా, బగాస్సే ఆధారిత కోజెనరేషన్ ప్లాంట్ ల నుంచి విద్యుత్ ఉత్పత్తి, ప్రెస్ మడ్ నుంచి ఉత్పత్తి చేయబడ్డ పొటాష్ అమ్మకం ద్వారా వచ్చే ఆదాయం, చక్కెర మిల్లుల టాప్ లైన్ ,బాటమ్ లైన్ ఎదుగుదలను మెరుగుపరిచింది.

కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు, ఎఫ్ ఆర్ పి పెంపుదల రైతులను చెరకు పండించ దానికి ప్రోత్సహించాయి. దేశీయంగా చక్కెర ఉత్పత్తి కోసం చక్కెర కర్మాగారాలనుకొనసాగించడానికి వీలు కల్పించాయి. చక్కెర రంగానికి సంబంధించి ప్రభుత్వం తీసుకున్న క్రియాశీలక మైన విధానాల కారణంగా భారత దేశం కూడా ఇప్పుడు ఇంధన రంగంలో ఆత్మనిర్భర్ గా మారుతోంది.

సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని అధికారికంగా నిర్వహిస్తాం : మంత్రి గంగుల

కరీంనగర్ , ఆగష్టు 4: సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తామని సీఎం కేసీఆర్ ప్రకటనను స్వాగతిస్తూ గౌడ సంఘం నాయకులు కరీంనగర్ తెలంగాణ చౌకులో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి గంగుల కమలాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గౌడ కులంలో పుట్టిన బహుజనులందరి హక్కుల కోసం పోరాడిన ఘనత సర్దార్ సర్వాయి పాపన్నది అన్నారు. అందరి హక్కుల కోసం పోరాడిన సర్వాయి పాపన్న జయంతిని అధికారికంగా నిర్వహించాలని గత 30 సంవత్సరాలుగా పోరాడుతున్నారు. కానీ సమైక్య పాలనలో సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించేందుకు నాటి పాలకులకు మనసు రాలేదు అన్నారు. బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన నాయకున్ని గౌరవించాలని బడుగు బలహీన వర్గాల ఆకాంక్షలు నెరవేర్చాలని సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలని సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు.

సీఎం కేసీఆర్ కు బడుగు బలహీన వర్గాల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. 18వ తేదీన సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను అధికారికంగా ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు.

బాధితులకు డబ్బులు చెల్లించాలి.. తీన్మార్ మల్లన్న డిమాండ్

కరీంనగర్ , ఆగష్టు 4:రామగుండం ఎరువుల కార్మాగారంలో ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు తీసుకోవడం సిగ్గుచేటని.. వెంటనే బాధితులందరికి డబ్బులు వాపస్ చేయాలని తీన్మార్ మల్లన్న డిమాండ్ చేశారు. గురువారం పెద్దపల్లి జిల్లా జూలపల్లి పోలీస్ స్టేషన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బాధితులు అప్పులు చేసి ఉద్యోగాలు వస్తాయని లక్షల రూపాయలు చెల్లించారని, వారికి ఉద్యోగాలు ఇవ్వకుండా మోసం చేశారన్నారు. ఈ వ్యవహారంలో తనకు సంబంధం లేదని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చెప్తున్నారని, సంబంధం లేకుంటే చర్చకు రావాలని డిమాండ్ చేశారు. రామగుండం నియోజకవర్గం బాధితులకు డబ్బులు చెల్లించి ప్రజలకు క్షమాపణలు చెప్పాలన్నారు. నిజాయితీ ఉంటే అమరవీరుల స్థూపం వద్ద లేదా అబిడ్స్ చౌరస్తాలో చర్చకు రావాలని డిమాండ్ చేశారు. బాధితుల నుండి డబ్బులు తీసుకున్న అధికార పార్టీ నాయకులు వెంటనే డబ్బులు చెల్లించాలని, లేకపోతే వారి పక్షాన పోరాటం చేస్తామన్నారు. ఎమ్మెల్యే తో ప్రతినిత్యం కలిసి ఉండే కార్పొరేటర్లే తమ ఆఫీస్ కు వచ్చి కాళ్లు మొక్కి క్షమాపణలు చెబుతున్నారన్నారు.

కాంగ్రెస్ పార్టీ నాయకులు కుర్సం ప్రభాకర్ కుటుంబంను పరామర్శించిన ములుగు ఎమ్మెల్యే సీతక్క

ములుగు , ఆగష్టు 4: (నేటినిజం ప్రతినిధి): ఈ రోజు మంగపేట మండల బండారిగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కుర్సం ప్రభాకర్ గారు చనిపోగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుంది అని ఆల్ ఇండియా మహిళ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క గారి కుమారుడు తెలంగాణ రాష్ట్ర యువజన నాయకులు ధనసరి సూర్య గారు అన్నారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు పూజారి సురేందర్ బాబు యువజన కాంగ్రెస్ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్సార్ ఖాన్ మండల యూత్ అధ్యక్షులు మురుకుట్ల నరేందర్ మండల ఉపాధ్యక్షులు తూడి భగవాన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి అయ్యోరి యన్నయ్య సోషల్ మీడియా ఇంచార్జి కర్రి నాగేంద్రబాబు అధికార ప్రతినిధి జగన్మోహన్ రెడ్డి ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు చాద మల్లన్న బీసీ సెల్ మండల అధ్యక్షుడు ముత్తినేని ఆదినారాయణ సింగిల్ విండో డైరెక్టర్ గంట సునీత రామారావు చెట్టుపల్లి వెంకటేశ

100 మంది వరుద బాధితులకు నిత్యావసర సరుకులు అందజేసిన ప్రశాంత్

ములుగు , ఆగష్టు 4: (నేటినిజం ప్రతినిధి): ఈ రోజు ములుగు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఉరుగొండ గ్రామానికి చెందినగొంది మాల్ల రెడ్డి నర్సమ్మ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ నర్సింహ రెడ్డి గీతా రాణి సహకారం తో ఇటీవలే కురిసిన భారీ వర్షాలకు ముంపుకు గురైన 100 మంది వరుద బాధితులకు నిత్యావసర సరుకులు కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క గారికి అందించిన ప్రశాంత్.

ఈ సందర్భంగా మాట్లాడుతూ నర్సింహ రెడ్డి గీతా రాణి లు అమెరికా లో ఉంటూ తమ వంతు పేద ప్రజలకు సహాయ సహకారాలు అందించడం అభినందనీయం అని సీతక్క గారు అన్నారు

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్లెల కుమారస్వామి,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్,మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా,మాజీ సర్పంచ్ ముశిన పెల్లి కుమార్ గౌడ్,యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి వంశీ కృష్ణ, తాండాల శ్రీను తో పాటు సహకార సంఘం డైరెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు

వజ్రోత్సవ ద్వి సప్తహానికి ఘనంగా ఏర్పాట్లు-కలెక్టర్ ఎస్ .కృష్ణ ఆదిత్య

ములుగు , ఆగష్టు 4: (నేటినిజం ప్రతినిధి): దేశానికి స్వతంత్రం వచ్చి 75 ఏండ్లు పూర్తవుతున్న సందర్భంగా ప్రతి ఒక్కరిలో స్ఫూర్తి నింపేందుకు''స్వతంత్ర భారత వజ్రోత్సవాలను'' వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నది. ఇందులో భాగంగా గురువారం రోజున కలెక్టర్ సమావేశం మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ కృష్ణ ఆదిత్యమాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేశభక్తితో ఈనెల 08 నుండి 22 వరకు స్వాతంత్ర ఉత్సవాలలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

కార్యక్రమం షెడ్యూల్..

ఆగస్టు 08,, ప్రారంభ సమరోహం.

ఆగస్టు 9. ఇంటింటికి జాతీయ పతాకాల పంపిణీ ప్రారంభం.

ఆగస్టు 10. వజ్రోత్సవ వన మహోత్సవములో భాగంగా గ్రామాల్లో మొక్కలు నాటడం, ఫ్రీడం పార్కుల ఏర్పాటు.

ఆగస్టు 11. ఫ్రీడం రన్ నిర్వహణ.

ఆగస్టు 12. రాఖి దినోత్సవం సందర్భంగా వివిధ మీడియా సంస్థల ద్వారా వజ్రోత్సవ కార్యక్రమాల ప్రచారాలకు విజ్ఞప్తి.

ఆగస్టు 13. విద్యార్థులు, యువకులు, మహిళలు, వివిధ సామాజిక వర్గాలతో వజ్రోత్సవ ర్యాలీలు.

ఆగస్టు 14. సాయంత్రం సాంస్కృతిక సారధి కళాకారుల చేత నియోజకవర్గ కేంద్రాల్లో ప్రత్యేక సాంస్కృతిక, జానపద కార్యక్రమాలు, ప్రత్యేకంగా పటాకులతో వెలుగులు.

ఆగస్టు 15. స్వాతంత్ర్య దిన వేడుకలు, ఇంటింటా జెండావిష్కరణ.

ఆగస్టు 16. ఏకకాలంలో ఎక్కడి వారక్కడ తెలంగాణ వ్యాప్తంగా సామూహిక జాతీయ గీతాలాపన, సాయంత్రం కవి సమ్మేళనాలు, ముషాయిరాలా నిర్వహణ.

ఆగస్టు 17. రక్తదాన శిబిరాల నిర్వహణ.

ఆగస్టు 18. ఫ్రీడమ్ కప్ పేరుతో క్రీడల నిర్వహణ.

ఆగస్టు 19. దవాఖానలు, అనాథ శరణాలయాలు, వృద్ధాశ్రమాలు, జైల్లల్లో పండ్లు, స్వీట్ల పంపిణీ.

ఆగస్టు 20. దేశభక్తి, జాతీయ స్ఫూర్తి చాటేలా ముగ్గుల పోటీ.

ఆగస్టు 21. అసెంబ్లీ ప్రత్యేక సమావేశం, దాంతోపాటు ఇతర స్థానిక సంస్థల ప్రత్యేక సమావేశం.

ఆగస్టు 22. ఎల్బీ స్టేడియంలో వజ్రోత్సవ ముగింపు వేడుకలు నిర్వహించుటకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేస్తున్నదని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా . , అడిషనల్(రెవెన్యూ) కలెక్టర్. వై వి గణేష్, ఏ. ఎస్ .పి. అశోక్ కుమార్. డి. ఆర్ .ఓ. రమాదేవి. ఎమ్మార్వో. సత్యనారాయణ స్వామి. డిపిఓ. వెంకయ్య. డి .ఆర్ .డి . నాగ పద్మజ. డి వై ఎస్ ఓ. వెంకటరమణ చారి.. డిప్యూటీ సీఈవో. ఏం రమాదేవి. ఏ ఈ ఈ. ఖీడః రాకేష్. జిల్లా సైన్స్ అధికారి. జయదేవ్. డిపిఆర్ఓ. రఫీక్ పాల్గొన్నారు

డైఅమ్మోనియం ఫాస్ఫేట్ (డిఏపి)లో భారతదేశం ఆత్మనిర్భర్‌గా మారనుంది.

న్యూఢిల్లీ ఆగష్టు 4: ఎరువులలో స్వయం సమృద్ధిని ప్రోత్సహించడానికి ఆత్మ నిర్భర్ భారత్ చొరవలో భాగంగా భారత ప్రభుత్వం బ్యాకెండ్ సరఫరా గొలుసును బలోపేతం చేయడానికి భారతీయ ఎరువుల కంపెనీలకు సలహాలు మరియు మద్దతునిస్తోంది. రాక్ ఫాస్ఫేట్ మరియు ఫాస్ఫోరిక్ యాసిడ్ వంటి ముడిసరుకుపై దేశం అధికంగా ఆధారపడటం వలన పెట్టుబడులు మరియు బహుళ-సంవత్సరాల దిగుమతి ఒప్పందాల ద్వారా ఖనిజాలు అధికంగా ఉన్న దేశాలలో తన ప్రవేశాన్ని విస్తరించడం ద్వారా సరఫరాలను మరియు ధరల పెరుగుదల నుండి దేశానికి రక్షణ కల్పించాలని యోచిస్తోంది.

ఈ దిశగా భారతదేశంలోని ప్రముఖ ఫాస్ఫేటిక్ ఎరువుల తయారీ సంస్థ కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, సెనెగల్‌లో ఉన్న రాక్ ఫాస్ఫేట్ మైనింగ్ కంపెనీ అయిన బావోబాబ్ మైనింగ్ అండ్ కెమికల్స్ కార్పొరేషన్ (బిఎంసిసి)లో 45% ఈక్విటీ వాటాను ఈ రోజు అధికారికంగా కొనుగోలు చేసింది. కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రి మరియు రసాయనాలు మరియు ఎరువుల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో బిఎంసిసి అధికారులు కోరమాండల్‌కు సెనెగల్ ప్రభుత్వం నుండి అంగీకార పత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ "ఖనిజ సంపన్న భౌగోళిక ప్రాంతాలలో పెట్టుబడులు పెట్టడం ద్వారా భారతదేశం ముడిసరుకు సరఫరా భద్రతను పటిష్టం చేస్తోందన్నారు. దేశ ఎరువుల అవసరాలను తీర్చడానికి సరఫరా భద్రతా లక్ష్యాలను సాధించడానికి ఇటువంటి పెట్టుబడులను ప్రారంభించడానికి భారత ప్రభుత్వం పరిశ్రమతో భాగస్వామ్యం కలిగి ఉంది. మన రైతులకు ఎరువుల లభ్యతను నిర్ధారించడానికి మేము కట్టుబడి ఉన్నాము మరియు దేశీయ ఉత్పత్తిని పెంచడానికి మరియు ఇతర దేశాలతో భాగస్వామ్యాన్ని నెలకొల్పడానికి కృషి చేస్తూనే ఉంటాము.

అలాగే డాక్టర్ మాండవీయ మాట్లాడుతూ "భారతదేశానికి ఫాస్ఫోరిక్ యాసిడ్‌ను సరఫరా చేసే ప్రముఖ దేశాలలో ఒకటైన సెనెగల్‌తో భారతదేశం సత్సంబంధ ద్వైపాక్షిక సంబంధాలను కలిగి ఉంది. సెనెగల్‌లోని రాక్ మైన్స్‌లో పెట్టుబడులు రెండు దేశాలకు పరస్పరం ప్రయోజనకరంగా ఉంటాయని మరియు ఇరుదేశాల స్నేహాన్ని మరింత బలోపేతం చేస్తుందని నేను ఆశిస్తున్నాను. మైనింగ్ సెనెగల్‌లో జరుగుతుంది మరియు డిఏబి ఉత్పత్తి భారతదేశంలో జరుగుతుంది. 10 ఎల్ఎంటి డైఅమ్మోనియం ఫాస్ఫేట్ (డిఏపి) మరియు నైట్రోజన్-ఫాస్పరస్-పొటాషియం (ఎన్‌పికె) తయారు చేయబడుతుంది.

కోరమాండల్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ శ్రీ అరుణ్ అలగప్పన్ మాట్లాడుతూ ఎరువులకు అవసరమైన కీలకమైన ముడి పదార్థాల సరఫరాకు అనుసంధానాలను ఏర్పాటు చేయడంలో భారత ప్రభుత్వం నిరంతర మార్గదర్శకత్వం మరియు ప్రోత్సాహానికికృతజ్ఞతలు తెలిపారు. "బిఎంసిసిలో పెట్టుబడి మా రాక్ ఫాస్ఫేట్ అవసరాలలో మూడింట ఒక వంతు వరకు సురక్షితం చేస్తుంది, మా సోర్సింగ్ బేస్‌ను వైవిధ్యపరుస్తుంది మరియు మా కార్యకలాపాలలో స్వయం సమృద్ధిని పెంచుతుంది. ఫాస్ఫేటిక్ ఎరువులలో సరఫరా భద్రతను నిర్మించడం కోసం ఆత్మ నిర్భర్ భారత్ లక్ష్యాన్ని సాధించడానికి మేము పెట్టుబడిని కొనసాగిస్తాము" అని తెలిపారు.

దేశంలో 75,000 దాటిన గుర్తింపు పొందిన స్టార్టప్‌ల సంఖ్య

న్యూఢిల్లీ ఆగష్టు 4: అంకుర సంస్థల (స్టార్టప్‌లు) రంగంలో దేశంలో అరుదైన మైలురాయిని చేరుకుందని కేంద్ర వాణిజ్యం, పరిశ్రమలు, వినియోగదారుల వ్యవహారాలు, ప్రజా పంపిణీ, జౌళి శాఖ మంత్రి శ్రీ పీయూష్ గోయల్ ఈ రోజు ప్రకటించారు. దేశంలో 75,000లకు పైగా గుర్తింపు పొందిన అంకుర సంస్థలు (స్టార్టప్‌లు) పనిచేస్తున్నాయని శ్రీ గోయల్ వెల్లడించారు. ఆవిష్కరణలు, అభివృద్ధి సాధించేందుకు దేశంలో ఉన్న శక్తి సామర్థ్యాలకు స్టార్టప్‌ల సంఖ్య నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. అభివృద్ధి సాధన దిశలో సాగుతున్న ప్రయత్నాలకు అంకుర రంగం సహకరిస్తుందని శ్రీ గోయల్ అన్నారు. పరిశ్రమల ప్రోత్సాహక, అంతర్గత వాణిజ్య మంత్రిత్వ శాఖ (డీపీఐఐటీ) గుర్తింపు లభించింది. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడుకల నేపథ్యంలో దేశంలో అంకుర సంస్థల రంగం నూతన చరిత్ర సృష్టించింది. ఆవిష్కరణలు, ఉత్సాహం మరియు వ్యవస్థాపక స్ఫూర్తికి అంకుర సంస్థల రంగం నిదర్శనంగా నిలిచింది.

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 2015 ఆగస్టు 15న ఢిల్లీ ఎర్రకోట నుంచి ప్రసంగించిన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ యువతలో నిగూఢంగా ఉన్న వ్యవస్థాపక శక్తిని వెలికి తీసి నవ భారత నిర్మాణం జరగాలని పిలుపు ఇచ్చారు. దీనిని స్ఫూర్తిగా తీసుకుని దేశంలో అంకుర సంస్థల రంగాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి దోహదపడే కార్యాచరణ ప్రణాళిక సిద్ధం అయ్యింది. దేశంలో ఆవిష్కరణలను ప్రోత్సహించి, అంకుర సంస్థల రంగ అభివృద్ధికి అవసరమైన పరిస్థితిని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కార్యాచరణ ప్రణాళిక రూపొందింది. 2016 జనవరి 16న ఈ ప్రణాళికను ప్రభుత్వం ప్రకటించింది. ప్రతి ఏడాది జనవరి 16ని అంకుర సంస్థల దినోత్సవంగా పాటించడం జరుగుతోంది. గత ఆరు సంవత్సరాలుగా విజయవంతంగా అమలు జరుగుతున్న కార్యాచరణ ప్రణాళిక దేశ అంకుర సంస్థల రంగం రూపురేఖలను పూర్తిగా మార్చేసింది. ప్రపంచంలో పెద్ద సంఖ్యలో అంకుర సంస్థలను కలిగి ఉన్న మూడో దేశంగా భారతదేశం అవతరించింది. దేశంలో తొలి 10వేల అంకుర సంస్థలు నమోదై గుర్తింపు పొందేందుకు 808 రోజులు పట్టింది. ప్రభుత్వ ప్రోత్సాహంతో అంకుర సంస్థల అభివృద్ధి వేగం పుంజుకుంది. తాజాగా కేవలం 156 రోజుల వ్యవధిలో 10వేల అంకుర సంస్థలు నమోదయి గుర్తింపు పొందడం గమనార్హం. దేశంలో సరాసరిన రోజుకు 80 కి పైగా అంకుర సంస్థలు నమోదు అవుతున్నాయి. ఇది పెద్ద సంఖ్యలో ప్రపంచంలో మరే దేశంలోను పెద్ద సంఖ్యలో అంకుర సంస్థలు నమోదు కావడం లేదు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహం, సహాయ సహకారాలతో దేశంలో అంకుర సంస్థలకు ఉజ్వల భవిష్యత్తు ఎదురుచూస్తోంది.

దేశంలో నవోదై గుర్తింపు పొందిన అంకుర సంస్థల్లో 12% సంస్థలు ఐటీ సేవల రంగంలో ఉన్నాయి . 9% సంస్థలు ఆరోగ్య రక్షణ, జీవన శాస్త్ర రంగంలో,7% సంస్థలు విద్యా రంగం,5% సంస్థలు వృత్తిపరమైన, వాణిజ్య సేవలు,5% సంస్థలు వ్యవసాయ రంగంలో సేవలు అందిస్తున్నాయి. దేశ అంకుర సంస్థల రంగం 746 లక్షల వరకు ఉపాధి కల్పించాయి. గత ఆరు సంవత్సరాలుగా అంకుర సంస్థల రంగం 110% వార్షిక వృద్ధి నమోదు చేసింది. 40% అంకుర సంస్థలు తరగతి ఎఎ ,తరగతి ఎఎఎ గా గుర్తింపు పొందిన నగరాల్లో ఏర్పాటు కావడం విశేషం. దేశ యువత అపారమైన సామర్థ్యం కలిగి ఉందని చెప్పడానికి ఇది ఒక నిదర్శనం

అల్ఫోర్స్‌లో ఘనంగా ముందస్తు శ్రావణ శుక్రవారం వేడుకలు

కరీంనగర్ , ఆగష్టు 4: (నేటినిజం ప్రతినిధి): కరీంనగర్ రేకుర్తి లోని అల్ఫోర్స్ గురుకులంలో ముందస్తుగా గురువారం శ్రావణ మాసం శుక్రవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు .శ్రావణ మాసం చాలా విశిష్టమైనదని మరియు సకల శుభాలను కలిగించేదని తద్వారా సుఖవంతమైన జీవితాన్ని గడపవచ్చని పాఠశాల నిర్వాహకులు స్థానిక రేకుర్తి లోని అల్ఫోర్స్ గురుకుల విద్యాలయంలో శ్రావణ మాసం విశిష్టత తెలిపే సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రారంభానికి ముందు వారు శ్రీమహాలక్ష్మి మాతకు వారు పూజా కార్యక్రమాన్ని ఆచరించి విద్యార్థులందరికి ఆశీసులందించారు . శ్రావణ మాసంలో వివిధ శుభకార్యాలను మరియు పుణ్య కార్యక్రమాలను పెద్ద సంఖ్యలో నిర్వహిస్తారని తద్వారా ముక్కోటి దేవతల కృపను పొందగలుగుతామని అభిప్రాయపడ్డారు . శ్రావణ మాసం అనగానే చాలా మందికి గుర్తుకు వచ్చేది వరలక్ష్మి శుక్రవారమని ఈ । పరమ పవిత్రమైన రోజున మహిళా మూర్తులందరు సౌభాగ్యవతులై పలు రకాలు గౌరీ వ్రతాలను చేపట్టి తోటి మహిళలతో ఆనందాన్ని పంచుకోవడమే కాకుండా వాయనాలు ఇస్తారని గుర్తుచేశారు . అన్నాదమ్ముల మరియు అక్కా చెల్లల భందాన్ని పటిష్టపరిచే రాఖీ పౌర్ణమి ఈ మాసంలోనే వస్తుందని ఈ పండుగ సోదరభావాన్ని పెంపొందించడమే కాకుండా సంభందాలను పటిష్టపరుస్తాయని వారు అభిప్రాయపడ్డారు . ప్రపంచం వ్యాప్తంగా ఈ వేడుకను చాలా ఆచార సాంప్రదాయాలతో నిర్వహించుకుంటారని గుర్తుచేస్తూ ఇదే మాసంలో శ్రీ శ్రీకృష్ణుని జన్మ చోటుచేసుకున్నదని వారి జన్మనే అత్యంత ప్రీతికరమైన శ్రీకృష్ణాష్టమిని చాలా ఉత్సాహంతో మరియు భక్తితో నిర్వహించుకుంటామని మరియు సమాజానికి శ్రీకృష్ణుడు అందించిన భోదనను తెలియపరుస్తామని వారు చెప్పారు . వేడుకలలో భాగంగా నిర్వహింపబడినటువంటి శ్రీ నవదుర్గా నమోస్తుతె : మరియు శ్రీ అష్టలక్ష్మి పాహిమామ్ గేయాలు మరింత వన్నె తెచ్చాయి . శ్రావణ మాసంలో చేపట్టేటువంటి వివిధ పూజా కార్యక్రమాలను విద్యార్థులు నాటిక రూపంలో తోటి వారికి చక్కగా తెలియజేశారు . అదేవిధంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి నాయనమ్మ ఏది మన వైనం అమ్మ , వచ్చిందమా శోభ శ్రావణ శోభ తెచ్చిందమ్మ శ్రావణ కళ , వరలక్ష్మి రావమ్మ మా ఇంటికి రావమ్మ నృత్య ప్రదర్శనలు చాలా ఆకర్శింపబడ్డాయి . వేడుకలలో భాగంగా పాఠశాలను చాలా చక్కగా అలకరించి వివిధ ముగ్గులు వేసి వన్నె తెచ్చారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయులు మరియు విధార్థులు పాల్గొన్నారు

13 మంది దారి దోపిడీ దొంగల అరెస్ట్ రూ.11 లక్షల నగదు స్వాధీనం

చిత్తూరు, ఆగష్టు 4: 13 మంది దారి దోపిడీ దొంగలను అరెస్ట్ చేసి.. వారి వద్ద నుంచి రూ.11 లక్షల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి వివరాలు వెల్లడించారు. గంగాధర్ నెల్లూరు నెల్లేపల్లి క్రాస్ వద్ద ఈనెల 1వ తేదీన నగదుతో జాన్సన్ అనే వ్యక్తి కారులో ప్రయాణిస్తుండగా.. కారును అడ్డగించి అతనిపై రాడ్లతో , కొయ్యలతో దాడి చేసి నగదు ఎత్తుకెళ్లారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా గురువారం 13 మంది దారి దోపిడీ దొంగలను జిల్లా ఎస్పీ అరెస్టు చూపించారు.

గుడిసె సదానందంను సన్మానించిన లోక్ అదాలత్ సభ్యుడు

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 4: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ కోర్టు లో సహాయ ప్రభుత్వ ప్లీడర్ ఎ జి పిగా నియమితులైన గుడిసె సదానందం ని గురువారం కోర్టు లోని ఛాంబర్ లో వేములవాడ కోర్టు లోక అదాలత్ సభ్యుడు చెన్న మాధవుని రామరాజు ఘనంగా సన్మానించి శుభా కాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు రెగుల దేవేందర్, పిట్టల భూమేష్, గడ్డం సత్య నారాయణ రెడ్డి , తది తరులు పాల్గొన్నారు

బొడ్డురాయి ఉత్సవాలకు ప్రోత్సహించి సహాయం చేసిన జాడి రామరాజునేత

ములుగు , ఆగష్టు 4: (నేటినిజం ప్రతినిధి): ఆగస్టు 4 గురువారం రోజున కన్నాయిగూడెం మండల కేంద్రం లోని లక్ష్మీపురం గ్రామపంచాయితీ పరిధిలో గల దేవాదులలో బొడ్డురాయి ఉత్సాహాలను ప్రోత్సహించి గ్రామపెద్దలు చేస్తూ ఉంటె అందుకు స్పందించిన మాజీ ఎంపీపీ దళితరత్న జాడి రామరాజునేత స్పందించి ఏంటనే కిషన్ మోర్చా జిల్లా నాయకులు బొమ్మరాజు రవీందర్ మరియు రెడ్డి సుమన్ ఆధ్వర్యం లో బీజేపీ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ జాడి రామరాజు నేత గ్రామపెద్దలకి 5000రూపాలు పంపినారని బొమ్మరాజు రవీందర్ అన్నారు అట్టి రూపాయలను గ్రామపెద్దలకు 5000రూపాయలు గ్రామపెద్దలకు ఇవ్వడం జరిగిందని బీజేపీ నాయకులు బొమ్మరాజు రవీందర్ మరియు రెడ్డి సుమన్ అన్నారు అదేవిదంగా బొడ్డురాయిఉత్సవాలకి ప్రోత్సహించి ఇచ్చినందుకు మాకుప్రోత్సహించి ముందుకు నడిపిస్తున్న జాడి రామరాజు నేత కు ప్రత్యక కృతజ్ఞతలని బీజేపీ నాయకులు అన్నారు అలాగే బొడ్డురాయి ఉత్సవాలు ఆనందంగా జరుపుకోవాలని అన్నారు ఈ సమావేశంలో నార్సింగారావు బొటా మహేష్ బొటా నర్సింగరావు చిలుముల పోశాలు ముక్కెర సాయిబాబు అంబారికాని సమ్మయ్య తదితరులు ఉన్నారు

భారీవర్షంతో నిండుగా ప్రవహిస్తున్న వాగులు.. పొలాల్లోకి పారుతున్న నీరు..!

రంగారెడ్డి, ఆగష్టు 4: వికారాబాద్ జిల్లా కేంద్రంతో పాటు పరిసర మండలాలలో గత రెండు రోజులుగా కురుస్తున్న బారీగా వర్షం కారణంగా.. వాగులు వంకలు నిండుగా ప్రవహిస్తున్నాయి. వాగులు, వంకలు పక్కన గల పంట పొలాలలోకి నీరు చేరటంతో రైతాంగం ఇబ్బందులు పాలవుతున్నారు. వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని శివసాగర్ చెరువు, కొంపల్లి చెరువు, మండలలోని సర్వన్ పల్లి ప్రాజెక్ట్, కోట్ పల్లి ప్రాజెక్ట్ పూర్తిగా నిండి నిండుకుండలా కనిపిస్తున్నాయి. దీంతో ఆయా ప్రాజెక్టులను వీక్షించేందుకు పర్యటకులు పోటెత్తున్నారు. ఇక గత రెండు రోజులుగా కురిసిన వర్షానికి వాగులలో నీటి ప్రవాహం బాగా పెరిగింది.. ఈ కారణంగా రైతులు తమ పొలాలలోకి వెల్లేందుకు జంకుతున్నారు.

ఇటీవల మోమిన్ పేట మండలం టేకుల పల్లి వద్ద వాగులో కొట్టుకుపోయిన అంజయ్య అనే రైతు మృతి చెందారు. జిల్లాలోని అన్ని మండలాలలో సాధారణ వర్షపాతం కంటే అదనంగా 50 శాతం వర్షం కురిసినట్లు సమాచారం. ఇదే వర్శాలు కొనసాగితే పంటలు పండటం కష్టమని ఇటు అధికారులు, రైతులు అభిప్రాయ పడుతున్నారు. ఇప్పటికైనా వర్షాలు తగ్గి ఎండలు కోడితే తప్ప భూములు ఆరిపోయే అవకాశాలు తక్కువగా ఉన్నాయి.

నిన్న జాకారం ప్రాచీనాలయం సందర్శన

నిన్న జాకారం ప్రాచీనాలయం సందర్శనశిథిలావస్థకు చేరిన నాటి కాకతీయుల విశిష్ట కళా సంపదకు నిదర్శనమైన ములుగు జిల్లాలో జాకారం సమీపంలోని ప్రాచీనాలయం. ఉత్సవాల పేరిట కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టే ప్రభుత్వాలు మన పూర్వీకులు ఇచ్చిన వారసత్వ సంపద అయిన ఇలాంటి ఆలయాలను పునరుద్ధరించాలి. ఇటీవల యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప ఆలయానికి చుట్టూ ఉన్న ఉప ఆలయాలతో పాటు శిథిలావస్థకు చేరిన జాకారం,నర్సాపురం, లక్ష్మీదేవిపేట, రామాంజపూర్, గణపూర్ కోటగుళ్లను పునరుద్ధరించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి..మొగుళ్ల భద్రయ్య

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన నగర మేయర్

- 84 మందికి గాను రూ.35.98 లక్షల విలువైన చెక్కులు పంపిణీ..

ఖమ్మం, ఆగష్టు 4: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం నియోజకవర్గం వివిధ వ్యాధి, బాధలతో వివిధ ఆసుపత్రిలో చికిత్సలు చేయించుకున్న బాధితులకు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సిఫారసు మేరకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి(సిఎంఆర్ఎఫ్) నుండి మంజూరైన 84?సిఎంఆర్ఎఫ్ చెక్కులకు గాను రూ. 35.98 లక్షల విలువైన చెక్కులను ఖమ్మం వీడియో'స్ కాలనీలోని రవాణా శాఖ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్‌క్యాంపు కార్యాలయంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం ద్వారా మన మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో నిత్యం సిఎంఆర్ఎఫ్ చెక్కుల దరఖాస్తులు స్వీకిరిస్తు అవి మంజూరు అయ్యే విధంగా కృషి చేసి పేదలకు ఆసరాగా నిలిచారని పేర్కొన్నారు.

పేదలకు సంబంధించి సంక్షేమలకు సంబంధించి అనేక రకాల సంక్షేమ పథకాలను కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అఓఖీఈ చెక్కులు తీసుకొని ప్రజల వద్దకే వచ్చి అందించారని, వారు అభివృద్ధి, సంక్షేమం పట్ల ఎప్పుడూ నిరంతరం ఆలోచిస్తూ, పేదలకు అందిస్తున్నారన్నారు.

నేటి వరకు వరకు 3030 చెక్కులను గాను రూ.12.68 కోట్ల రూపాయల విలువైన చెక్కులు పంపిణి చేయడం సంతోషకరమన్నారు.

కార్యక్రమంలో సుడా చైర్మన్ విజయ్ గారు, డిప్యూటీ మేయర్ ఫాతిమా ముక్తార్ గారు, ంఓఅ చైర్మన్ లక్ష్మి ప్రసన్న, కార్పొరేటర్లు పల్లా రోజ్ లీనా, పాకలాపాటి విజయనిర్మల, దోరెపల్లి శ్వేత, కమర్తపు మురళి, దండా జ్యోతి రెడ్డి, నగర ఖీూ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, షకీనా, ఆరెంపుల వీరభద్రం, హేచ్చు ప్రసాద్, తదితరులు ఉన్నారు.

అష్టైశ్వర్యాలొసగె 'వరప్రదాయినీ' వరలక్ష్మీ దేవి వ్రతం

శ్రావణమాస ప్రాముఖ్యత :

శ్రావణమాసం అనగానే శుక్రవారాలు, మంగళవారాలు హిందువుల లొగిళ్ళు ముంగిట ముచ్చటైన ముగ్గులతో, గుమ్మాలకు పసుపు, కుంకుమలద్ది మామిడి తోరణాలను కట్టి, ఇక పూజా మందిరాన్ని 'వరప్రదాయినీ' వరలక్ష్మీ దేవీని పువ్వులతో, కొత్తగా కొని తెచ్చిన బంగారు, వెండి వస్తువులతో శోభాయమానంగా ఒక్కొక్కరు ఒక్కోరీతిలో అలంకరించి పూజిస్తూ అనవాయితి అంది పుచ్చుకున్న సంప్రదాయంతో వరలక్ష్మీ దేవి అనుగ్రహానికి పాత్రులై అష్టైశ్వర్యాలను పొందాలని భక్తి ప్రపక్తులతో సేవించి తరిస్తారు. అందులో శ్రావణ పౌర్ణమి ముందు వచ్చే రెండొవ శుక్రవారం మరింత ప్రత్యేకతను కలిగి ఉండటాన ఆరోజు స్త్రీలు వరలక్ష్మీ దేవికి నోములు, పూజలు, వ్రతాలు చేసేందుకు భక్తి శ్రద్ధలతో సంసిద్ధులౌతుంటారు. ఇక ఈ శ్రావణమాసంలో వచ్చే అనేక పండుగలు నాగపంచమి, జంధ్యాల పౌర్ణమి, శుక్లఏకాదశి, కృష్ణాష్టమి, పొలాల అమావాస్య, నాగచతుర్థి, దామోదర ద్వాదశి, వరాహజయంతి ఇంకా శ్రావణ సోమవారాలు, శనివారాలు అన్నీ ప్రత్యేకమైనవే. అందుకు కారణమేమంటే శ్రావణమాసాన్ని చంద్రుడి మాసంగా, చంద్రుడు మనః కారకుడు కావున చంద్రుని చార నుంచి జరుగబోవు దుష్ఫలితాలను తొలగించుకుని, శుభాలను పొందేందుకు నియమ నిష్ఠలతో 'వరప్రదాయిని' వరలక్ష్మీ దేవిని అర్చించి, ఆరాధిస్తూ జరిపే పూజలు ఫలప్రదమై అష్టైశ్వర్యాలు లభిస్తాయనీ పురాణేతిహాసాల కథనం తెలుకునే ముందు శ్రీమహాలక్ష్మిని స్తుతిస్తూ... శ్రీమహాలక్ష్మీ వైశిష్ట్యం గురించి...

శ్లోకం: లక్ష్మీం క్షీర సముద్ర రాజతనయాం శ్రీరంగ ధామేశ్వరీం,
దాసీభూత సమస్తదేవ వనితాం లోకైక దీపాంకురాం
శ్రీ మన్మందకటాక్షలబ్ధివిభవత్ బ్రహ్మేంద్ర గంగాధరాం
త్వాం త్రైలోక్య కుటుంబినీం సరసిజం వందే ముకుందప్రియం॥

శ్రీ మహాలక్ష్మీ వైశిష్ట్యం:

వైకుంఠపురంలో ఉన్న శ్రీమహాలక్ష్మీ క్షీరసాగరంలో ఉద్భవించింది. స్వర్గంలో స్వర్ణలక్ష్మి, ఇంద్రలక్ష్మి, మహారాజులపాలిట రాజ్యలక్ష్మి, స్త్రీలకు ఆమె సౌభాగ్యలక్ష్మి, వరాలనిచ్చే వరలక్ష్మీ. భక్తితో వేడుకుంటే కోరిన వరాలను ప్రసాదించే కల్పవల్లి వరలక్ష్మీ దేవి. శ్రీమహావిష్ణువు దేవేరి లక్ష్మీదేవి, అష్టావతారాలలో వరలక్ష్మీ ఒకరు. మహాలక్ష్మీ సంపదల తల్లి, సంపద అనే మాటకు సనాతన ధర్మంలో అనేక అర్థాలున్నాయి. ధనం, పుష్టి, ఆరోగ్యం, మిత్రత్వం, సౌమనస్యం, శాంతి, కలహంలేని పరిస్థితి బలం అనుకూలమైన కుటుంబం, కార్యసిద్ధి, విజయం, చిరునవ్వు, ఇవన్నీ లక్ష్మీ రూపాలు. ఈ సంపదలన్నింటి సమాహార స్వరూపాన్ని లక్ష్మీదేవిగా ఉపాసించారు మహర్షులు. ఇవన్నీ శ్రీవిభూతులు. వీటిని పొందాలంటే తగిన సాధన, అర్హత ఉండాలని ధార్మిక గ్రంథాలు బోధించాయి. మహాభారతంలో భీష్ముడు గొప్ప వృత్తాంతాన్ని వివరించారు. ఒకప్పుడు దైత్యులవద్ద లక్ష్మీదేవి నెలకొని సంపదలన్నీ ప్రసాదించింది. కానీ, ఒకసారి వారిని వదలి, యోగ్యుడైన ఇంద్రుడి ముందు ప్రత్యక్షమైంది. 'శ్రీమహాలక్ష్మీని' ఉద్దేశించి అమ్మా! నువెవ్వరు? ఎందుకు వచ్చావు? ఎక్కడినుంచి వస్తున్నావు? ఎక్కడికి వెళుతున్నావు? అని ప్రశ్నించాడు దేవేంద్రుడు. అప్పుడు శ్రీమహాలక్ష్మీ దేవేంద్రుడితో సంభోదిస్తూ... ఒకప్పుడు దైత్యులు ధర్మనిరతులై, ధైర్యంతో సత్యాన్ని, సన్మార్గాన్ని వదలకుండా ఉండేవారు. అందుకే వారివద్ద నేనున్నాను. నా ఉనికితో వారంతా ఉన్నత స్థితిని, వైభవ విజయాలను అనుభవించారు. కానీ, స్వయంగా ధన మదంతో, విజయాల గర్వంతో సత్య, ధర్మాలను విడిచిపెట్టారు. ధర్మవిరుద్ధమైన భోగాల వెంట పడ్డారు. క్రోధాల్ని పెంచుకున్నారు. ఈర్ష్యాసూయలకు లోనయ్యారు. దానితో వారిని వదిలి పెట్టాను. పరిశుభ్రత, సదాచారం, క్రమశిక్షణ ఉన్నంతకాలం వారివద్ద ఉన్నాను. సధర్మాన్ని పాటించేవారివద్ద, ధైర్యంతో సత్కార్యాలు చేసేవారి చెంత నేనుండి కరుణిస్తాను. దానం, అధ్యయనం, దైవపూజ, గురుపూజ, అతిథిపూజలను పాటించేవారి ఇంట నేనుంటాను. ఇంటిని శుభ్రంగా ఉంచినవారు, స్త్రీలను గౌరవించేవారు, జితేంద్రియులు, సత్యవాదులు నా కరుణకు తగినవారు. దయామయులు, కృతజ్ఞులు, ప్రియంగా మృదువుగా మాట్లేవారు, నియమబద్ధంగా జీవించేవారు..... నా అనుగ్రహానికి పాత్రులు. వారిని నేను విడిచిపెట్టను, సంధ్యాకాలంలో నిద్రపోనివారు, తల్లిదండ్రులను, ఆచార్యులను గౌరవించేవారు, సంపదలకు అర్హులు. దానవులు భోగలాలసులై ఈ మర్యాదలన్నీ అతిక్రమించటంచేత వారి స్థానాలను నేను వదిలిపెట్టాను. ధర్మ, సత్య, శీలాదిసద్గుణాలను కలిగిఉన్న కారణంగా నిన్ను అనుగ్రహిస్తున్నాను. అన్న లక్ష్మీదేవి మాటలు విని ఇంద్రుడు ఆమెను పూజించాడు. ఈ వృత్తాంతము 'భారతం' శాంతి పర్వంలోనిది. పాలకులు, ప్రజలు భోగాలాలస వీడి నీతినియమాలతో జీవన విధానాన్ని అలవర్చుకోవడమే నిజమైన లక్ష్మీవ్రతం. మంచి లక్షణాల స్వరూపమే లక్ష్మీదేవి అనేది సారాంశం. పై ఇతివృత్తం ద్వారా భీష్ముడు ధర్మరాజుకు గొప్ప హితము బోధించాడు.

వరాలతల్లీ 'వరలక్ష్మీ'

శ్రావణమాసంలో రెండవ శుక్రవారం వరలక్ష్మీ నామాంకితమైన శుభదినం. సిరిసంపదలను కాంక్షించే మానవులందరూ శ్రద్ధగా శ్రీమహాలక్ష్మిని విశేష పూజలతో, వ్రతాచరణతో మొక్కుకొనే చక్కని సందర్భం. లక్ష్మీ అంటే సిరిసంపదలే కాదు. కళలూ, కాంతులనూ, శోభనలనూ, సౌందర్యాన్ని, శుభాలను సూచిస్తుంది. వాటన్నింటికీ వరలక్ష్మీదేవి అధిష్ఠానదేవత. ఆమె అష్టలక్ష్మీ స్వరూపిణీ. మనిషి యోగక్షేమాలకూ, సుఖజీవనానికీ, కావలసిన వనరులనూ ఎనిమిది భాగాలు చేస్తే అవన్నీ లక్ష్మీదేవి రూపాలే. "ఆదిలక్ష్మీ, ధాన్యలక్ష్మీ, ధైర్యలక్ష్మీ, గజలక్ష్మీ, సంతానలక్ష్మీ, విజయలక్ష్మీ, విద్యాలక్ష్మీ, ధనలక్ష్మీ" అని వరలక్ష్మీ తల్లి అష్టరూపాలు. ఆమెను పూజిస్తే అన్ని లభిస్తాయి. మనకే కాదు, ఆమె సమస్త దేవతా వనితలను వశంచేసుకున్న మహారాణి. బ్రహ్మకూ, ఇంద్రుడికీ, గంగాధరుడుకీ వైభవాన్నిచ్చేది వరలక్ష్మీ తల్లి కటాక్షమే. ఆ వరలక్ష్మీ దేవి పేరున ఉన్న వ్రతాన్ని ఆచరించడానికి ఏ నిష్ఠలు, నియమాలు, మడులు అవసరం లేదు. నిర్మలమైన మనస్సు, నిశ్చలమైన భక్తి, ఏకాగ్రచిత్తం ఉంటే చాలు. వరలక్ష్మీవ్రతం ఎంతో మంగళకరమైంది. ఈ వ్రతాన్నిచేయడంవల్ల లక్ష్మీదేవి కృపాకటాక్షలు కలిగి ఐశ్వర్యం సిద్ధిస్తుంది. సకల శుభాలుకలుగుతాయి. మహిళలు దీర్ఘకాలం సుమంగళిగా ఉండేందుకు ఈ వ్రతం ఆచరించడం తప్పనిసరి. లక్ష్మీదేవి సంపదలనిచ్చే తల్లి. సంపదలంటే కేవలం ధనం మాత్రమే కాదు. ధాన్య సంపద, పశు సంపద, గుణ సంపద, జ్ఞాన సంపద మొదలైనవి ఎన్నో ఉన్నాయి. 'వర' అంటే శ్రేష్ఠమైన అర్థం కూడా ఉంది. శ్రావణమాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజున వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించాలి. ఆ రోజున వీలుకాకపోతే తరువాత వచ్చే శుక్రవారాలలో కూడా ఈవ్రతాన్ని చేసుకోవచ్చు. వరలక్ష్మీ వ్రత కథలోని నాయిక చారుమతి. చారుమతి ఈ సులక్షణాల వల్లనే వరలక్ష్మీ కరుణకు నోచుకుందని పురాణ సందేశం. వరలక్ష్మీ వ్రతానికి ఆది దేవతయ్యైన లక్ష్మీదేవి ఒకనాటి రాత్రి సమయంలో చారుమతికి కలలో సాక్షాత్కరించింది. సువాసినులందరూ చేసే ప్రాభవ వ్రతం. 'శ్రీ వరలక్ష్మీ నమస్తు వసుప్రదే, సుప్రదే' శుక్రవారం రోజున జరుపుకునే వరలక్ష్మీ వ్రతంతో ధన, కనక, వస్తు, వాహనాది సమృద్ధులకు మూలం. శ్రావణ శుక్రవార వ్రతాలతో పాపాలు తొలిగి లక్ష్మీ ప్రసన్నత కలిగి లక్ష్మీకటాక్షం సిద్ధిస్తుంది.

వరలక్ష్మీ వ్రతం: పూజా విధానం.. పాటించాల్సిన నియమాలు, తోరం, వ్రత కథ

శ్రీమహావిష్ణువు జన్మ నక్షత్రం శ్రావణం పేరుతో వచ్చే మాసం శ్రావణం. చాంద్రమాన ప్రకారం.. తెలుగు సంవత్సరాదిలో ఐదో నెల శ్రావణం. ఈ నెలలో నోములు, వ్రతాలు, పూజలకు ప్రశస్తి. భక్తితో వేడుకుంటే కోరిన వరాలను ప్రసాదించే కల్పవల్లి వరలక్ష్మీ దేవి. శ్రీమహావిష్ణువు దేవేరి లక్ష్మీదేవి అష్టావతారాలలో వరలక్ష్మీ ఒకరు. ఆ వరలక్ష్మీ దేవి పేరున ఉన్న వ్రతాన్నిఆచరించడానికి ఏ నిష్ఠలు, నియమాలు, మడులు అవసరం లేదు. నిర్మలమైన మనస్సు, నిశ్చలమైన భక్తి, ఏకాగ్రచిత్తం ఉంటే చాలు. వరలక్ష్మీవ్రతం ఎంతో మంగళకరమైంది. ఈ వ్రతాన్నిచేయడంవల్ల లక్ష్మీదేవి కృపాకటాక్షలు కలిగి ఐశ్వర్యం సిద్ధిస్తుంది. సకల శుభాలుకలుగుతాయి. మహిళలు దీర్ఘకాలం సుమంగళిగా ఉండేందుకు ఈ వ్రతం ఆచరించడం తప్పనిసరి. లక్ష్మీదేవి సంపదలనిచ్చే తల్లి. సంపదలంటే కేవలం ధనం మాత్రమేకాదు. ధాన్య సంపద, పశు సంపద, గుణ సంపద, జ్ఞాన సంపద మొదలైనవి ఎన్నో ఉన్నాయి. 'వర' అంటే శ్రేష్ఠమైన అర్థం కూడా ఉంది.

వ్రత విధానం

వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించే రోజున ఉదయాన్నే లేచి తలస్నానం చేసి, ఇంటిని శుభ్రం చేసుకోవాలి. ఇంట్లోని పూజా మందిరంలో ఒక మండపాన్ని ఏర్పాటుచేసుకోవాలి. ఈ మండపం పైన బియ్యపు పిండితో ముగ్గువేసి, కలశం ఏర్పాటుచేసుకోవాలి. అమ్మవారి ఫోటో లేదా రూపును తయారుచేసి అమర్చు కోవాలి. పూజాసామగ్రి, తోరాలు, అక్షతలు, పసుపు గణపతిని ముందుగానే సిద్ధం చేసుకుని ఉంచాలి.

వరలక్ష్మి పూజా సామగ్రి:

పసుపు, కుంకుమ, గంధం, విడిపూలు, పూల మాలలు, తమలపాకులు, 30 వక్కలు, ఖర్జూరాలు, అగరవత్తులు, కర్పూరం, చిల్లర పైసలు, తెల్లని వస్త్రం, రవికల గుడ్డ, మామిడి ఆకులు, ఐదు రకాల పండ్లు, అమ్మవారి ఫోటో, కలశం, కొబ్బరి కాయలు తెల్ల దారం లేదా నోము దారం, లేదా పసుపు రాసిన కంకణం, ఇంటిలో తయారుచేసిన నైవేద్యాలు, బియ్యం, పంచామృతాలు.

దీపపు కుందులు, ఒత్తులు, నెయ్యి.వరమహాలక్ష్మీ అమ్మవారి కలశ స్థాపన, అలంకరణశ్రావణమాసం పేరు చెప్పగానే గుర్తుకువచ్చేది వరలక్ష్మీ వ్రతం. తెలుగు రాష్ట్రాల్లోని హిందువులు అందరూ ఈ వ్రతాన్ని ఆచరిస్తారు. లేకపోతే ఎవరైనా చేస్తే వెళ్లి తీర్థప్రసాదాలు, శ్రావణ పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం నాడు వరలక్ష్మీ వ్రతం రోజున తెల్లవారుజామునే నిద్రలేచి, అభ్యంగన స్నానాన్ని ఆచరించాలి. ఇంటికి ఈశాన్య భాగంలో ఆవుపేడతో అలికి ముగ్గులు పెట్టి, మండపాన్ని ఏర్పాటుచేయాలి. మండపంలో బియ్యం పోసి అందంగా తీర్చిదిద్ది, అందులో కలశాన్ని ఉంచి, మర్రి, మామిడి, మేడి, జువ్వి, రావి చిగుళ్లను అందులో వేయాలి. కలశంపై కొబ్బరికాయ ఉంచి, ఎరుపు రంగు రవిక గుడ్డను దానికి అలంకరించాలి. తొలుత కొబ్బరికాయను నునుపుగా చేసి, ఎక్కువ వెడల్పు ఉండే భాగంలో అమ్మవారి ముఖాన్ని తయారుచేయాలి. ముఖం ఏర్పాటుచేసే భాగంలోనే పసుపును ముద్దలాచేసి కొబ్బరికాయకు అద్దాలి. తర్వాత కొద్దిగా పొడి పసుపును తీసుకుని దానిపై చల్లాలి. అనంతరం మైదా పిండి తీసుకుని, అందులో కొంచెం పసుపువేసి కలపాలి. ఈ ముద్దను వేలితో బలపంలా వత్తుకుని అమ్మవారికి చెవులు, ముక్కును తయారుచేయాలి. ముందు చెవులు, తర్వాత ముక్కును కొబ్బరికాయకు పసుపు అద్దిన భాగంలో ఉంచాలి. అనంతరం సన్నని అగ్గిపుల్లతో కళ్లను ముక్కుకు ఇరువైపులా మార్కింగ్ చేసుకోవాలి. కనుబొమలు కూడా గీసి, కను పాపలకు బియ్యపు పిండి, తర్వాత కాటుకను అద్దాలి. దీనిని పక్కన ఉంచి, కలశానికి ఓ పెద్ద చెంబును తీసుకుని దానికి మధ్యలో ఓ కర్రను కట్టాలి. మరో మర చెంబును తీసుకుని ఎడమవైపునకు ఎక్కువగా ఉండేలా మరో చిన్న కర్రను కట్టి, దాని చుట్టూ రవికల గుడ్డను చుట్టాలి. పెద్దదానిపై చిన్న మర చెంబును ఉంచి, చీరలో మూడో వంతు భాగాన్ని కుచ్చిళ్లుగా వేసి అలకరించాలి. తర్వాత చేతులను అమ్మవారికి అమర్చాలి. అభయ హస్తం కొద్దిగా వెనుక్కు, వదరహస్తం కొద్దిగా ముందుకు ఉండేలా చూసుకోవాలి. కలశంపై అమ్మవారు నిలబడటానికి వీలుగా బేబీ పిల్లోలా ఉండే ఆకారాన్ని ఉంచాలి. అమ్మవారి ముఖం కలశంపైకి ఉంచడానికి ముందే నగలను అలంకరించాలి. అమ్మవారి మెడలా వాటిపై చిన్న మట్టుగిన్నె ఉంచాలి. ఇది కంఠంలా ఉంటుంది కాబట్టి, కంఠాభారణం ఉంచాలి. తర్వాత చెవుపోగులు, ముక్కుపుడక ఉంచి, కలశంపై ముఖాన్ని ఏర్పాటుచేయాలి. తర్వాత బరువు తక్కువ ఉండే కిరీటం శిరస్సుపైన ఉంచాలి. తర్వాత వరలక్ష్మీదేవిని ఆవాహనం చేయాలి. వరలక్ష్మీని కీర్తిస్తూ ధ్యాన ఆవాహన షోడశోపచారాలు, అష్టోత్తరశత నామాలతో అర్చన చేయాలి. అమ్మవారిని అష్టోత్తర శత నామాలలో ఒక్కొక్క నామానికి ఓ విశిష్టత ఉంది. వేదాల్లో వీటికి సంబంధించి 108 కథలున్నాయి. బ్రహ్మ వైవర్త, విష్ణు, స్కంద, పద్మ, ఖాండ పురాణాల్లో లక్ష్మీదేవి వైభోగం, పూజాప్రాశస్త్యం గురించి పేర్కొన్నారు.

తోరపూజ:

తెల్లటి దారాన్ని ఐదు లేక తొమ్మిది పోగులు తీసుకుని దానికి పసుపు రాయాలి. ఆ దారానికి ఐదు లేక తొమ్మిది పూలు కట్టి ముడులు వేయాలి. అంటే ఐదు లేక తొమ్మిది పోగుల దారాన్ని ఉపయోగించి, ఐదు లేక తొమ్మిదో పువ్వులతో ఐదులేక తొమ్మిది ముడులతో తోరాలను తయారుచేసుకుని, పీఠం వద్ద ఉంచి పుష్పాలు, పసుపు, కుంకుమ, అక్షతలు వేసి, తోరాలను పూజించి ఉంచుకోవాలి. ఆవిధంగా తోరాలను తయారుచేసుకున్న తరువాత పూజకు సిద్ధంకావాలి. తోరాన్ని అమ్మవారి వద్ద ఉంచి అక్షతలతో తోరపూజ మంత్రపఠనంతో పూజించాలి. ఆ శ్లోకం చదువుతూ తోరం కట్టుకోవాలి.

బద్నామి దక్షిణేహస్తే నవసూత్రం శుభప్రదం
పుత్రపౌత్రాభివృద్ధించ మమ సౌభాగ్యం దేహిమే రమే

వరలక్ష్మీ వ్రత కథ

పూర్వం శౌనకాది మహర్షులను ఉద్దేశించి సూత మహర్షి ఇలా చెప్పారు. మునులారా! స్త్రీలకు సౌభాగ్యాన్ని ప్రసాదించే ఒక వ్రతాన్ని పరమ శివుడు పార్వతికి చెప్పారు. లోకోపకారం కోరి ఆ వ్రతాన్ని గురించి మీకు తెలియజేస్తాను .శ్రద్ధగా వినండి అన్నారు. పరమేశ్వరుడు ఒకనాడు తన భస్మసింహాసనంపై కూర్చుని ఉండగా నారదమహర్షి ఇంద్రాది దిక్పాలకులు స్తుతి స్తోత్రాలతో ఆయను కీర్తిస్తున్నారు. ఆమహత్తర ఆనంద సమయంలో పార్వతీదేవి పరమేశ్వరుడ్ని ఉద్దేశించి ప్రాణేశ్వర! స్త్రీలు సర్వసౌఖ్యాలు పొంది, పుత్ర పౌత్రాభివృద్ధిగా తరించుటకు తగిన వ్రతం ఒకదానిని చెప్పండి అని కోరింది. అందుకా త్రినేత్రుడు దేవీ! నీవు కోరినవిధంగా స్త్రీలకు సకల శుభాలు కలిగించే వ్రతం ఒకటి ఉన్నది. అది వరలక్ష్మీవ్రతం. దానిని శ్రావణమాసం రెండో శుక్రవారం నాడు ఆచరించాలని తెలిపాడు. అప్పుడు పార్వతీదేవి దేవా! ఈ వరలక్ష్మీ వ్రతాన్ని ఆదిదేవతలు ఎవరుచేశారు? ఈ వ్రతాన్ని ఎలా చేయాలో వివరంగా చెప్పండని కోరింది. కాత్యాయనీ పూర్వకాలంలో మగధ దేశంలో కుండినం అనే పట్టణం ఒకటి ఉండేది. ఆపట్టణం బంగారు కుడ్యములతో రమణీయంగా ఉండేది. ఆ పురంలో చారుమతి అనే ఒక బ్రాహ్మణ స్త్రీ ఉండేది. ఆమె సుగుణవతి. వినయ విధేయతలు, భక్తిగౌరవాలు గలయోగ్యురాలు. ప్రతిరోజూ ప్రాతఃకాలాన నిద్రలేచి భర్త పాదాలకు నమస్కరించి ప్రాతఃకాల గృహకృత్యాలను పూర్తిచేసుకుని అత్తమామలను సేవలో తరించేంది.

వరలక్ష్మీ సాక్షాత్కారం

వరలక్ష్మీ వ్రతానికి ఆదిదేవతయైన వరలక్ష్మీదేవి ఒకనాటి రాత్రి సమయంలో చారుమతికి కలలో సాక్షాత్కరించింది. ఓ చారుమతీ ఈ శ్రావణ పౌర్ణమి నాటికి ముందు వచ్చే శుక్రవారం నాడు నన్ను పూజించు... నీవు కోరిన వరాలు, కానుకలను ఇస్తానని చెప్పి అంతర్ధానమైంది. చారుమతి సంతోషించి. హే జననీ! నీకృపా కటాక్షాలు కలిగినవారు ధన్యులు. వారు సంపన్నులుగా, విద్వాంసులుగా మన్ననలు పొందుదూరు. ఓ పావనీ! నా పూర్వజన్మ సుకృతం వల్ల నీ దర్శనం నాకుకలిగింది' అని పరిపరివిధాల వరలక్ష్మిని స్తుతించింది. అంతలోనే మేల్కొన్న చారుమతి అదంతా కలగా గుర్తించి తన కలను భర్తకు, అత్తమామలకు తెలియజేసింది. వారు చాలా సంతోషించి చారుమతిని వరలక్ష్మీవ్రతాన్ని చేసుకోమని చెప్పారు. పురంలోని మహిళలు చారుమతి కలను గురించివిని వారు కూడా పౌర్ణమి ముందు రాబోయే శ్రావణ శుక్రవారం కోసం ఎదురుచూడసాగారు. శ్రావణ శుక్రవారం రోజున పట్టణంలోని స్త్రీలందరూ ఉదయాన్నే లేచి తలారాస్నానం చేసి పట్టువస్త్రాలు ధరించి చారుమతి గృహానికి చేరుకున్నారు. చారుమతి తన గృహంలో మండపం ఏర్పాటుచేసి ఆ మండపంపై బియ్యంపోసి పంచపల్లవాలైన రావి, జువ్వి, మర్రి, మామిడి, ఉత్తరేణి మొదలైన ఆకులతో కలశం ఏర్పాటు చేసి వరలక్ష్మీదేవిని సంకల్ప విధులతో సర్వమాంగళ మాంగళ్యే శివే సర్వార్థసాధికే శరణ్యే త్రయంబకే దేవీ నారాయణి నమోస్తుతే ! అంటూ ఆహ్వానించి ప్రతిష్ఠించింది. అమ్మవారిని షోడశోపచారాలతో పూజించి, భక్ష్య, భోజ్యాలను నివేదించారు. తొమ్మిది పోగుల తోరాన్ని చేతికి కట్టుకుని, ప్రదక్షిణ నమస్కారాలు చేశారు. మొదటి ప్రదక్షిణ చేయగానే కాలి అందియలు ఘల్లుఘల్లున మోగాయి. రెండో ప్రదక్షిణ చేయగానే హస్తాలకు నవరత్నఖచిత కంకణాలు ధగధగ మెరవసాగాయి. మూడో ప్రదక్షిణ చేయగానే అందరూ సర్వాభరణభూషితులయ్యారు. వారు చేసిన వరలక్ష్మీ వ్రతం ఫలితంగా చారుమతి గృహంతో పాటు, ఆపట్టణంలో ఇతర స్త్రీల ఇళ్లు కూడా ధన, కనక, వస్తు వాహనాలతో నిండిపోయాయి. వారి వారి ఇళ్ల నుంచి గజ తరగరథ వాహనాలతో వచ్చి ఇళ్లకుతీసుకెళ్లారు. వారంతా మార్గమధ్యంలో చారుమతిని వేనోళ్ళ పొగుడుతూ ఆమెకు వరలక్ష్మీ దేవి కలలో సాక్షాత్కరించి అనుగ్రహించగా ఆమె చేసిన వ్రతంతో తమని కూడా మహద్భాగ్యవంతులను చేసిందని ప్రశంసించారు. వారంతా ఏటా వరలక్ష్మీవ్రతం చేసి సకల సౌభాగ్యాలతో సిరిసంపదలుకలిగి, సుఖ జీవనం గడిపి ముక్తిని పొందారు. మునులారా! శివుడుపార్వతికి ఉపదేశించిన ఈ వరలక్ష్మీవ్రత విధానాన్ని సవిస్తరంగా మీకువివరించాను. ఈ కథ విన్నా, ఈ వ్రతం చేసినా, ఈ వ్రతం చేసినప్పుడు చూసినా కూడా సకల సౌభాగ్యాలు, సిరిసంపదలు, ఆయురారోగ్యైశ్వర్యాలు సిద్ధిస్తాయని సూత మహాముని శౌనకాది మహర్షులకు చెప్పారు. ఈ కథ విని అక్షతలు శిరసుపై వేసుకోవాలి. ఆ తరువాత ముత్తైదువులకు తాంబూలాలు ఇవ్వాలి. అందరికీ తీర్థప్రసాదాలు ఇచ్చి, పూజ చేసినవారు కూడా వాటిని తీసుకోవాలి. అమ్మవారికి పెట్టిన నైవేద్యాన్ని వాళ్లే ఆరగించాలి. రాత్రి ఉపవాసం ఉండి, భక్తితో వేడుకుంటే వరాలందించే తల్లి వరలక్ష్మీ దేవి. వరలక్ష్మీని పూజించడం చాలా శ్రేష్ఠం. శ్రీహరి జన్మ నక్షత్రమైన శ్రవణం పేరిట వచ్చే మాసంలో ఈ వ్రతాన్ని చేస్తే విశేష ఫలితాలు దక్కుతాయి. సర్వమంగళ సంప్రాప్తి, సకలాభీష్టం, నిత్య సుమంగళిగా వర్ధిల్లాలని మహిళలు ఈ వ్రతం చేస్తారు. వరలక్ష్మీ వ్రతంతో మనకు సర్వం ప్రాప్తిస్తాయి. శ్రీ (ధనం), భూ (భూమి), సరస్వతి (చదువు), ప్రీతి (ప్రేమ), కీర్తి, శాంతి, తుష్టి (సంతోషం), పుష్టి (బలం) కలుగుతాయి. నవకాయ పిండి వంటలు, ఫలాలను నైవేద్యంగా సమర్పించి, తొమ్మిది దారాలతో తయారు చేసిన తోరాన్ని అర్చించి, దాన్ని కుడిచేతికి కట్టుకోవాలి. భక్తితో ప్రదక్షిణపూర్వక నమస్కారాలు పూర్తిచేసి ఇంటికి వచ్చిన ముత్తైదువులకు వాయినాలు ఇచ్చి ఆశీర్వాదం తీసుకోవాలి. వరలక్ష్మీ తల్లి దీవెనలతో ఆరోగ్య ఐశ్వర్యాల అభివృద్ధితో సర్వమానవాళి వర్ధిల్లుగాక!

సర్వేజనాః సుఖినోభవంతు.

-శారద శృంగేరి
9490 26 1119

ఆచార్య వాసిరెడ్డి భాస్కరరావు స్మారక సాహిత్య పురస్కారం 2022కై కవితా సంపుటాలకు ఆహ్వానం

అరసం వరంగల్ వారు ప్రతి సంవత్సరం ఒక్కో సాహిత్య ప్రక్రియకు ఆచార్య వాసిరెడ్డి భాస్కరరావు స్మారక సాహిత్య పురస్కారం ప్రదానం చేయుట మీకు తెలిసిందే. 2022 సంవత్సరంకు గాను కవిత్వానికి ప్రదానం చేయుటకు నిర్ణయించనైనది కావున కవితా సంపుటాలను ఆహ్వానిస్తున్నాం .

నిబంధనలు

1) సంపుటాలు మాత్రమే పంపాలి సంకలనాలు (collections) స్వీకరించబడవు. వచన,గేయ కవితాసంపుటాలు,దీర్ఘకవితలు పంపవచ్చు.

2)2018 జూలై నుండి 2022 జూన్ వరకు ప్రచురించినవై ఉండాలి.

3)మొదటి ముద్రణలు మాత్రమే పంపాలి

4)నాలుగు ప్రతులు పంపాలి. ప్రతులు చేరవలసిన చివరి తేది 31 ఆగస్టు 2022

5)ఎంపికైన గ్రంథకర్త కు అక్టోబర్ 2022లో హనుమకొండలో జరుగు ప్రత్యేక కార్యక్రమంలో రూ?5000/- నగదు,శాలువ,జ్ఞాపిక తో పురస్కారం ప్రదానం చేయనగును.

పుస్తకాలు పంపవలసిన చిరునామా
చందనాల సుమిత్ర, ఇంటి నెంబర్, 5 - 11 - 902
హనమాన్ నగర్. పెగడపల్లి క్రాస్ రోడ్
హనమకొండ , 506009

కవులు సకాలంలో వారి పుస్తకాలు పంపవలసినదిగా అరసం వరంగల్ అధ్యక్షులు నిధి,ప్రధాన కార్యదర్శి పల్లేరు వీరస్వామి గార్లు ఒక ప్రకటనలో కోరారు. ఇతర వివరాలకు సంప్రదించ వలసిన నెంబర్లు 9701000306,9441602605,9550217802

డా॥తిరునగరి స్మారక పురస్కారం

భారత్ భాషా భూషణ్, కవితిలక,తెలంగాణ ప్రభుత్వ మహాకవి డాక్టర్ దాశరథి సాహిత్య పురస్కార గ్రహీత, డా.తిరునగరి గారి జయంతి (సెప్టెంబర్24) సందర్భంగా కవనమిత్ర సాహిత్య సేవా సంస్థ 'పద్యం మరియు వచన కవిత్వాలకు' సాహితీ పురస్కారాలను ఇవ్వడానికి సంకల్పించింది.

ఎంపికైన వచన కవిత్వం మరియు పద్య కవితా సంపుటాలలో రచయితలకు ఒక్కొక్కరికి 5,116/- రూపాయల నగదు పురస్కారంతో పాటు జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందజేయడం జరుగుతుంది.

రచయితలు 2020,2021 సంవత్సరాలలో ప్రచురితమైన తమ కవితా సంపుటాలను 3చొప్పున,హామీ పత్రం జత చేసి **31-8-2022** వ తేదీ లోపు పంపించాలి.

రచనలు పంపవలసిన చిరునామా:

- పెసరు లింగారెడ్డి,అధ్యక్షులు, కవనమిత్ర సాహిత్య సేవా సంస్థ,ఇంటి నం:10-650/1, రవీంద్ర నగర్, నాగారం ,కీసర మండలం,మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా, 500083.మొబైల్:9010292500

విధులను బహిష్కరించి నిరసన తెలిపిన వేములవాడ బార్ అసోసియేషన్ సభ్యులు

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 4: (నేటినిజం ప్రతినిధి): సిరిసిల్ల పట్టణం సమీపంలో న్యాయవాది మోగిలి రాజు పై దాడి ని నిరసిస్తూ గురువారం వేములవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేములవాడ జూనియర్ సివిల్ కోర్టులో న్యాయవాదులు అత్యవసర సమావేశమై నల్ల బ్యాడ్జీలు ధరించి కోర్టు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు ...ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వేముల సుధాకర్ మాట్లాడుతూ న్యాయవాది మోగిలి రాజు పై దాడిని తీవ్రంగా ఖండిస్తూ న్యాయ వాదుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకు రావాలని డిమాండ్ చేశారు. రాజుపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గడ్డం సత్యనారాయణ రెడ్డి, కార్యదర్శి గుడిసె సదానందం, సీనియర్ న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, నెరేళ్ల తిరుమల గౌడ్, పిట్టల మనోహర్, గుండా రవి, అవదుత రజనీ కాంత్ , సంపత్ గౌడ్, పర్లాపల్లి అంజయ్య , సయ్యద్ తహెర్ పాషా, ప్రశాంత్, అభిలాస్ ,దివాకర్, దేవయ్య, నవీన్, అన్నపూర్ణ, మహేందర్, నరేష్, మహేష్ బాబు, సుదర్శన్, రాజ్ కుమార్ ,తదితరులు పాల్గొన్నారు.

మానిటరింగ్ ఆఫీసర్ నియామకం



రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 4: (నేటినిజం ప్రతినిధి): మూడో తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించడానికి జిల్లావ్యాప్తంగా 35 పాఠశాలలను ఎంపిక చేసి ఆరుగురు